# విజయవాడ వార్త



## శెలవు దినాల్లో అక్రమ సెంట్రింగ్!

**– తొలగించిన మున్సిపల్ అధికారులు**

విజయవాడ కార్పొరేషన్, ఆగష్టు 25, ప్రభాతవార్త: అక్రమ నిర్మాణాలను విజయవాడ మున్సిపల్ శాఖ ఎంత పకడ్బంధీగా పసిగట్టి తొలగిస్తున్నప్పటికి అక్రమార్కులు చెలరేగిపోతున్నారు. దొరికిందే తడవుగా అక్రమ కట్టడాలను నిర్మిస్తున్నారు. తూర్పు నియోజకవర్గం గురునానక్ నగర్‌లో డోర్‌నెంబర్



54-20-11, ప్లాట్ నెంబర్ 45 నందు గత వారం రోజుల్లో వచ్చిన శెలవుదినాలను అవకాశంగా తీసుకుని ఆ భవన యజమాని చేపట్టిన అక్రమనిర్మాణాన్ని మున్సిపల్ అధికారులు గుర్తించారు. హుటాహుటిన బిల్డింగ్ ప్లాన్ పరిశీలించి శ్లాబ్ అక్రమంగా వేసినట్లు గుర్తించి దానికి ఎటువంటి అనుమతులు లేవని గమనించి దానిని గురువారం సిబ్బందితో తొలగించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశాలను అందుకున్న సర్కిల్ 3 సిటి ప్లానర్ మరియు ఏసిపి 3 ఇన్‌చార్జి జుటేన్ చీరన్ రాయ్ ఆధ్వర్యంలో ఈ అక్రమ నిర్మాణాన్ని తొలగించారు. ఈ సందర్భంగా ఏసిపి 3 మాట్లాడుతూ ఇటువంటి అక్రమ నిర్మాణాలను ఎటువంటి అనుమతులు లేకుండా నిర్మిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## పేదల పక్షపాతి సిఎం జగన్: ఉదయభాను

జగ్గయ్యపేట, ఆగస్టు 25, ప్రభాతవార్త : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి పేదల పక్షపాతి అని, కుల, మత, ప్రాంత, పార్టీ బేధాలు చూడకుండా అర్హులైన అందరికి సంక్షేమ పథకాలు అందిస్తున్నారని ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట ఎంఎల్ఏ సామినేని ఉదయభాను అన్నారు. జగ్గయ్యపేట మండలం షేర్‌మహ్మద్‌పేట గ్రామంలో గురువారం నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం



కార్యక్రమంలో పాల్గొన్న ఉదయభానుకు గ్రామంలోని వైఎస్ఆర్‌సిపి నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. మహిళలు కర్పూర హారుతులందివ్వగా పార్టీ గ్రామ నాయకులు పూలమాలలతో స్వాగతించారు. ఈసందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ రాష్ట్రంలో ఎలాంటి విషమ పరిస్థితులు ఉన్నా సంక్షేమ పథకాలను కొనసాగిస్తుండటం అభినందనీయమన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా ప్రజలను నేరుగా కలుసుకుంటూ వారి ఎదుర్కొనే సమస్యలను తెలుసుకుంటూ వాటిని వెంటనే పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రజలకు ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరిస్తున్నట్లు పేర్కొన్నారు. కాగా కాగా కార్యక్రమంలో కెడిసిసి ఛైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, పార్టీ నాయకులు బత్తుల రామారావు, చేని కుమారి, సిహెచ్ శ్రీను, దర్శినాల కమలేష్‌రాజు, శరణం బాలయ్య, గుర్రం నరసింహారావు, కాకనబోయిన ఆదినారాయణ, కాకనబోయిన చైతన్య, చలమల శ్రీను, మోరె వినోద్, జొన్నభట్ల సతీష్‌కుమార్, షేక్ సైదా, చల్లా సుశీల, జూనెబోయిన నాగలక్ష్మి, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## 'అన్న క్యాంటీన్‌ను ధ్వంసం చేయటం అమానుషం'

చాట్రాయి, ఆగస్టు25, ప్రభాతవార్త: పది మందికి అన్నం పెట్టాలనే ఉద్దేశ్యంతో ఏర్పాటు చేసిన అన్న క్యాంటెన్లు ధ్వంసం చేయటం అమానుషమని ఏలూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి మందపాటి బసవారెడ్డి ధ్వజమెత్తారు. చంద్రబాబు నియోజకవర్గం అయిన కుప్పంలో అన్న క్యాంటెన్ ధ్వంసం చేయటంపై చాట్రాయి సెంటరులో గురువారం దర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికార పార్టీకి ఓటమి భయం పట్టుకొని విద్వంసాలు సృష్టిస్తోందని ఆరోపించారు. పేద ప్రజలకు ఆకలిని తీర్చేందుకు అన్న తారక రామారావు పేరుతో అన్నా క్యాంటిన్లు



ఏర్పాటు చేసి అయిదు రూపాయిలకే టిఫిన్, బోజనం పంపిణీ చేస్తుంటే వైస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అన్న క్యాంటిన్లు రద్దు చేయటంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ అధినేత తన స్వంత నియోజకవర్గంలో ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు పర్యటిస్తుంటే వైస్సార్ కాంగ్రెస్ పార్టీ గూండాలు దౌర్జన్యానికి దిగటం అమానుషమన్నారు. మండల తెలుగుదేశం పార్టీ అద్యక్షులు మరిడి చిట్టిబాబు, జక్కంపూడి ప్రదీప్, కందుల కృష్ణ, వంగల సుబ్బారావు, బొట్టు రామచంద్రరావు, వెల్డి నాగేశ్వరావు, కోట జోషి, కంచర్ల హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతన క్షేత్రంలో అన్నాభిషేకం



జగ్గయ్యపేట, ఆగస్టు 25, ప్రభాతవార్త : పట్టణంలోని పాలేటి ఒడ్డునగల శ్రీఅన్నపూర్ణసమేత కాశీవిశ్వేశ్వ స్వామి పంచాయతన క్షేత్రంలో గురువారం మాస శివరాత్రి సందర్భంగా అన్నాభిషేక కార్యక్రమాన్ని దివ్యంగా నిర్వహించారు. 11 కిలోలతో ఆలయ భక్తబృందం అన్నాభిషేకం తదుపరి ధూప, దీప, నైవేద్య హారతులతో విశేషపూజలు నిర్వర్తించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీచేశారు. పట్టణంలోని గాలిమిషన్ బజార్‌లోగల శ్రీబ్రహ్మానందస్వామి వారి మఠం శివాలయంలో మాసశివరాత్రి సందర్భంగా మాస శివరాత్రిప్రదోషకాలార్చన, పూజా కార్యక్రమాలను అర్చకులు తెలిదేవరపల్లి భరద్వాజ నిర్వహించారు.

## అన్న క్యాంటీన్ ధ్వంసం హేయమైన చర్య

ఎ కొండూరు, ఆగష్టు 25, ప్రభాతవార్త : చిత్తూరు జిల్లా కుప్పం మున్సిపాలిటీలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నా క్యాంటీన్‌ను వైసిపి గూండాలు ధ్వంసం చేయడం హేయమైన చర్యఅని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి (మైనార్టీసెల్) ఎస్‌ఎం ఫైజాన్ గురువారం ప్రెస్‌మీట్‌లో వైసిపి గుండాల వైఖరిని తీవ్రంగా ఖండించారు. పేదలకు పట్టెడన్నం పెట్టే అన్నా క్యాంటిన్‌ను ధ్వంసం చేయడం ద్వారా వైసిపి ప్రభుత్వానికి పేదల పట్ల ఏ మాత్రం ప్రేమ లేదని, మానవత్వం అసలే లేదని ఈ సంఘటన ద్వారా రుజువైందని ఫైజాన్ ప్రభుత్వ తీరును విమర్శిం చారు. కుప్పం సంఘటన పట్ల వైసిపి ప్రభుత్వ గుండా రాజ్యాన్ని ప్రజలు అసహించు కుంటున్నారని, ప్రజాస్వామ్యవాదులు ఖండించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు.

## గుంటూరు యార్డుకు 38వేలకు పైగా మిర్చిబస్తాల రాక

గుంటూరు, ఆగష్టు25, ప్రభాతవార్త : గుంటూరు మిర్చియార్డుకు వివిధ ప్రదేశాల నుంచి 38,090 బస్తాల మిర్చి గురువారం అమ్మకానికి యార్డుకు వచ్చాయి. వీటిలో 38,466 బస్తాల మిర్చి అమ్మకాలు జరిగాయి. ఇంకా 4,857 బస్తాల మిర్చి నిల్వఉంది. కామన్ వెరైటీ 334 రకం రూ.8,000నుంచి 26,000వరకు, ఐదవ నంబర్ రకం రూ.13,000నుంచి 25,000 వరకు, 273 నంబర్ రకం రూ.16,000 నుంచి రూ.26,000 వరకు, 341 నంబర్ రకం రూ.12,800 నుంచి 27,000 వరకు, తేజ రకం రూ.7,200నుంచి రూ.24,500వరకు, బాడిగి రూ.11,000 నుంచి 27,000వరకు, తాలురకం రూ.4,000 నుంచి రూ.12,500 వరకు ధరపలికింది.

## చెరువులో పడి ఒకరు మృతి

చాట్రాయి, ఆగస్టు25, ప్రభాతవార్త: ప్రమాదవశాస్తూ చాట్రాయి దీప చెర్వులో పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన బుధవారం సాయంత్రం జరిగింది. సేకరించిన వివరాల ప్రకారం చాట్రాయికి చెందిన గోళ్ల రాము (50) చాట్రాయ భీమ చెర్వు వైపు బహిర్భూమికి వెళ్లగా చెర్వులోకి వంగటంతో ఒక్కసారిగా తూలి చెర్వులో పడ్డాడు. చెర్వులో నీరు పుష్కలంగా ఉండటంతో బయటకు తీసేందుకు ఎంత ప్రయత్నం చేసిన ఫలితం లేకుండాపోయింది. మృతదేహాన్ని వెలికి తీసి పోస్టుమార్ధం నిమిత్తం నూజివీడు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు చాట్రాయి ఎస్.ఐ. ప్రతాప్‌రెడ్డి చెప్పారు. మృత దేహాన్ని పోస్టుమార్ధం అనంతరం గురువారం తీసుకురాగా కుటుంబం మొత్తం శోక సముద్రంలో మునిగిపోయింద. మృతి చెందిన రాముకు భార్య ఒక కుమార్తె, కుమారుడు ఉండగా వీరికి వివాహం అయింది.




కృష్ణాజిల్లా పెడనలో వైఎస్సార్ నేతన్న నేస్తం కార్యక్రమంలో చెక్కును అందజేస్తున్న సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి,

## ఇంద్రకీలాద్రిపై దసరా ఉత్సవాలకు ఘనంగా ఏర్పాట్లు

విజయవాడ ఇంద్రకీలాద్రి, ఆగష్టు 25, ప్రభాతవార్త: శ్రీ దుర్గామల్లేశ్వరస్వామి వార్ల దసరా మహోత్స వాలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని డిప్యూటీ సిఎం, రాష్ట్రదేవాదాయశాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ అన్నారు. సెప్టెంబర్ 26 నుంచి అక్టోబర్ 5 వరకు నిర్వహించే కనకదుర్గమ్మ అమ్మవారి దసరా ఉత్సవాల

**సెప్టెంబర్ 26 నుంచి అక్టోబర్ 5 వరకు: భక్తులకు అసౌకర్యం తలెత్తకుండా చర్యలు సమన్వయ కమిటీ సమావేశంలో డిప్యూటీ సిఎం కొట్టు సత్యనారాయణ ఆదేశం**




నిర్వహణపై గురువారం మంత్రి దేవాదాయ, పోలీసులు, రెవెన్యూ, నగరపాలక సంస్థ, వైద్య, ఆరోగ్య, ఆర్‌అండ్‌బి తదితర శాఖల అధికారులతో కలెక్టర్ కార్యాలయ వీడియో కాన్ఫరెన్స్ హాలులో సమన్వయ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. మంత్రి మాట్లాడుతూ, దసరా ఉత్సవాల్లో ప్రతి రోజు 30వేల మంది భక్తులు అమ్మవారిని దర్శించుకుంటారన్నారు. అక్టోబర్ 2న ఆదివారం మూల నక్షత్రం రోజున రెండు లక్షల మంది వరకు భక్తులు వచ్చే అవకాశం ఉందన్నారు. అమ్మవారి దర్శనానికి తరలి వచ్చే భక్తులకు ఎటువంటి లోటుపాట్లు లేకుండా త్వరితగతిన దర్శనం జరిగేలా ఏర్పాట్లును చేపట్టాలని అన్నారు. గత రెండు సంవత్సరాలుగా కరోనా వైరస్ నేపథ్యంలో భక్తుల సంఖ్యను నియంత్రించటం జరిగిందన్నారు. అయితే ఈఏడాది కరోనా తగ్గుముఖం పట్టిన నేపథ్యంలో అంచనాకు మించి భక్తులు తరలివచ్చే అవకాశం ఉందన్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకుని పటిష్టమైన ఏర్పాట్లు చేయాల్సి ఉందని అధికారులకు మంత్రి ఆదేశించారు.. ఆన్‌లైన్ టిక్కెట్లు విక్రయించిన్పటికీ మాన్యువల్‌గా కూడ టిక్కెట్లను విక్రయించే ఏర్పాట్లు చేయాలన్నారు. ఘాట్ లైన్ మొత్తం క్యూ లైన్లు ఏరనఆపటు ఏసి లిఫ్ట్‌ల ద్వారా విఐపిలను అమ్మవారి దర్శనం చేయించేందుకు సాధ్యాసాధ్యాలను పరిశీలించాన్నారు. ప్రసాదాల విక్రయాలకు అదనపు కౌంటర్లు ఏర్పాటు చేయాలన్నారు. జిల్లా యంత్రాంగం కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా నిరంతరం భక్తుల రద్దీని, ఏర్పాట్లను పరిశీలిస్తూ అధికారులకు సూచనలు అందించి లోటుపాట్లు లేకుండా విజయవంతంతా ఉత్సావాలను నిర్వహించాలని మంత్రి సూచించారు. దేవాదాయ శాఖ కమిషనర్ హరి జవహరలాల్, జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు, జెసి ఎస్ నుపూర్ అజయ్, మునిసిపల్ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుడ్కర్, డిఆర్వో కె.మోహన్‌కుమార్, నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే వెల్లంపల్లి, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు, తూర్పు నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జి దేవినేని అవినాష్, ఎమ్మెల్సీలు ఎండి రహుల్లా, టి.కల్పలతరెడ్డి, ఆలయ కార్యనిర్వహణాధికారి డి.భ్రమరాంబ, డిసిపి మేరీ ప్రశాంతి, ఆలయ స్థానచార్యులు వి.శివప్రసాద్, ప్రధాన అర్చకులు దుర్గా ప్రసాద్, వైదిక కమిటీ సభ్యులు, ఆలయ ఇఇలు కోటేశ్వరరావు, రమాదేవి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పంటల సాగుపై రైతులకు అవగాహన సదస్సు

ఎ కొండూరు, ఆగష్టు 25, ప్రభాతవార్త: ఎన్‌టిఆర్ జిల్లా విజయవాడ రైతు శిక్షణాకేంద్రం, జగ్గయ్యపేట మండలం గరికపాడు కెవికె వారి ఆధ్వర్యంలో ఎ కొండూరు మండలం కంభంపాడు గ్రామంలో రైతులకు వివిధ రకాల పంటలపై గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ టి.మాధవీలత పాల్గొని మాట్లాడుతూ వరిపంటలో




సమగ్ర పోషక, కలుపు, సస్యరక్షణ చర్యల గురించి రైతులకు అవగాహన కల్పించారు. వరిపంటకు నాట్లు కొనలను తప్పనిసరిగా తుంచాలని, ప్రతి 2 మీటర్ల నాట్లకు 20 సెంటీమీటర్ల వెడల్పు గల కాలిబాటలు తీయాలని అన్నారు. డిటిసి ఎడిఎ మోనిషా, తిరువూరు ఎడిఎ జి.కెనడీ, డాక్టర్ సిహెచ్‌వి నరసింహారావు, పిసి గరికపాడు, శాస్త్రవేత్త డాక్టర్ పి.ఎస్.శివప్రసాద్, ఎంపిటిసి మెంబర్ కోట పుల్లారావు, వైసిపి మండల యూత్ అధ్యక్షుడు కాలసాని చెన్నారావు (రాడ్), ఏవో ఎస్‌కె టిప్పుసుల్తాన్, ఎఇవో ఎ.రామచంద్రరావు, విఎఎలు శ్రీలక్ష్మి తిరుపతమ్మ, రైతులు పాల్గొన్నారు.

## వివాహిత అనుమానాస్పద మృతి



జగ్గయ్యపేట, ఆగస్టు 25, ప్రభాతవార్త : పట్టణంలోని వైవై కాలనీలో గురువారం నల్లజర్ల మానస (35)అనే వివాహిత అనుమానాస్పద స్థితిలో మృతి చెందినట్లు ఎస్ఐ బివి రామారావు తెలిపారు. ఇంటిలో ఉరివేసుకుని వేలాడుతుండగా భర్త గమనించి వెంటనే ఆసుపత్రికి తీసుకువెళ్ళారని అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారని తెలిపారు. మృతురాలి మానసిన పరిస్థితి సరిగాలేదని, భర్త పిల్లలు నిద్రిస్తుండగా వంట గదిలో ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు ఫిర్యాదు అందిందని, కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

## అన్నక్యాంటీన్ వద్ద టిడిపి ఆందోళన

జగ్గయ్యపేట, ఆగస్టు 25, ప్రభాతవార్త : రాష్ట్రంలో వైఎస్ఆర్‌సిపి అరాచకాలు పెరిగిపోయా యని, అధికారంలోకి వచ్చిన రోజు నుండే ప్రజావేదిక కూల్చటం ద్వారా విధ్వంసక పరిపాలన మొదలైందని, నేడు కుప్పంలో అన్నక్యాంటిన్‌పై దాడులుచేసి ధ్వంసం చేయటం దారుణమని తెలుగుదేశం పార్టీ జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)



ధ్వజమెత్తారు. జగ్గయ్యపేట పట్టణంలోని సీతారామపురంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీమంత్రి, విజయవాడ పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు నెట్టెం రఘురామ్, మాజీ ఎంఎల్ఏ రాజగోపాల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్నక్యాంటీన్ వద్ద రాష్ట్ర ప్రభుత్వం, వైఎస్ఆర్‌సిపి వైఖరిని ఖండిస్తూ నిరసన చేపట్టారు. టిడిపి జెండాలు, నిరసన తెలుపుతూ నలుపురంగు జెండాలు చేతపట్టి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలుచేశారు. ఏరాష్ట్రంలో ఎక్కడా ఇంతటి దుర్మార్గ ప్రభుత్వం లేదన్నారు. ప్రజలు ఈపార్టీకి బుద్ధిచెప్పటం ఖాయమన్నారు. నియోజకవర్గ తెలుగు మహిళ విభాగం అధ్యక్షురాలు, కౌన్సిలర్ కన్నెబోయిన రామలక్ష్మి మాట్లాడుతూ వైఎస్ఆర్‌సిపి నాయకులు, కార్యకర్తలు అనే కంటే రౌడీలు అని సంభోదించాలని, మాజీ సిఎం చంద్రబాబునాయుడు కుప్పం పర్యటనకు వెళితే సెక్యూరిటీ ఇవ్వాల్సిందిపోయి, అడ్డుకుని రాళ్ళతో దాడులుచేయటం, జెడ్‌ఫస్ కేటగిరిలోని చంద్రబాబు సెక్యూరిటీకి తోడ్పాటునివ్వాల్సిన పోలీసులు కూడా ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. కాగా అన్నక్యాంటీన్‌లో 48వ రోజు గురువారం పెనుగంచిప్రోలు మండలం నవాబుపేట గ్రామానికి చెందిన గురిజాల అప్పారావు, రమాదేవి వారి తాత-నాయనమ్మ దివంగత గిరిజాల అంజయ్య-వెంకట్రావమ్మల జ్ఞాపకార్థం అన్నదానం ఏర్పాటుచేవారు. కార్యక్రమాల్లో మాజీ ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), నియోజకవర్గ టిడిపి నాయకులు శ్రీరాం ధనుంజయ, టిడిపి నాయకులు మేకా వెంకటేశ్వర్లు, యలమంచిలి రాఘవ, మైనేని రాధాకృష్ణ, షేక్ ఖాసిం, తాళ్ళూరి వెంకటేశ్వర్లు, మారేపల్లి శౌరి, కె సైదులు, కేళీ నాగేశ్వరావు, షేక్ అక్బర్, గెల్లా వైకుంఠేశ్వరరావు, కారుపాటి దేవిడ్, శివరాత్రి శ్రీనివాసరావు, రాటకొండ బ్రహ్మేశ్వరరావు, పసుమర్తి మహేష్, దోగుపర్తి నాగభూషణం, కంచేటి గీతారాణి, చల్లా సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

## మండల్ సిఫార్సులు అమలయ్యేదాకా పోరాటం

గుంటూరు అర్బన్, ఆగష్టు 25, ప్రభాతవార్త : పాలకుల నిర్లక్ష్య ధోరణి కారణంగా రాష్ట్రంలో బీసీలు అభివృద్ధికి నోచుకోక అన్నీ రంగాల్లో వెనకబడ్డారని ఏపి బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేశన శంకరరావు పేర్కొన్నారు. గురువారం బీసీల ఆరాధ్య దైవం, బీహార్ మాజీ సీఎం బిపి మండల్

**--త్వరలో బిసీల నూతన రాజకీయపార్టీ ఏర్పాటు**
**--ఏపి బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేశన శంకరరావు**



జయంతోత్సవాలు స్థానిక శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో ఏపి బిసి సంక్షేమ సంఘా ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కేశన మాట్లాడుతూ బిపి మండల్ జయంతి బీసీలకు పండుగ లాంటిదన్నారు. దివంగత ప్రధాని మొరార్జీదేశాయ్ హయాంలో మండల్ దేశవ్యాప్తంగా రెండేళ్ళపాటు పర్యటించి దేశంలో బీసీల స్థితిగతులు వారి సమస్యలపై సమగ్ర అధ్యాయనం చేసి బీసీల అభ్యున్నతికి అవసరమైన 42సిఫార్సులు చేసి కేంద్రానికి నివేదిక అందించారన్నారు. ఆనాటి నుండి కేంద్రం అధికారం చేపట్టిన వివిధ రాజకీయపార్టీలు మండల్ సిఫార్సులు బుట్టదాఖలుచేసి బీసీల సంక్షేమాన్ని విస్మరించాయని ఆవేదన వ్యక్తంచేశారు. గత కాంగ్రెస్, నేటి భాజపా ప్రభుత్వాలు బీసీలను ఓటుబ్యాంకుగా వాడుకొని వదిలేస్తున్నాయని మండిపడ్డారు. కులగణన చేపట్టకుంటే బీసీలకు న్యాయం జరగదని ఆవేదన వ్యక్తంచేశారు. రాజా ్యధికార సాధనే లక్ష్యంగా బీసీలు కలిసికట్టుగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. బీసీలకు వెన్నుదనునగా నిలిచేందుకు బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో త్వరలో బీసీలను నూతన రాజకీయపార్టీ ఏర్పాటు చేయనున్నట్లు స్పష్టం చేశారు. బిసి ఎస్సీ, ఎస్టీ మైనార్టీ వర్గాలను కలుపుకొని రాజ్యాధికార సాధన దిశగా నూతన బిసి రాజకీయపార్టీ ఉంటుందని వెల్లడించారు. పూలే, భీమ్‌ల ఆశయ సాధన దిశగా ఏపి బిసి సంక్షేమ సంఘం పనిచేస్తుందని పేర్కొన్నారు. తొలుత మండల్ చిత్రపటానికి బిసి నేతలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులరి ్పంచారు. అనంతరం సంఘ రాష్ట్ర గౌరవాధ్యక్షునిగా డాక్టర్ నిమ్మల శేషయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షునిగా మల్లె ఈశ్వరరావు, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిగా కోలా అశోక్, యువజన విభాగ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కొల్లూరు హనుమంతరావు జిల్లా గౌరవాధ్యక్షుడిగా ముసలయ్యను నియమిస్తూ కేశన వారికి నియామక పత్రాలు అందజేశారు. తొలుత నగరంలో భారీ బైక్ ర్యాలీ నిర ్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘ యువజన విభాగ రాష్ట్ర అధ్యక్షుడు కుమ్మర క్రాంతికుమార్, బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్, ఎమ్మెల్సీ డొక్కా మాణిక్యవరప్రసాద్, మిర్చి యార్డు డైరెక్టర్ ఏసురత్నం, బీసీ సంఘ రాష్ట్ర నేతలు తన్నీరు ఆంజనేయులు, అన్నవరపు నాగమల్లేశ్వరరావు, కన్నామాస్టారు, బ్రహ్మానందశర్మ, పావులూరి హనుమంతరావు, శివరాఘవయ్య, పెద్దఎత్తున వివిధ బీసీ కులాల సంఘీయులు పాల్గొన్నారు.

# అమ్మవారికి ప్రత్యేక పూజలు

**యడ్లపాడు, అగస్టు 25, ప్రభాతవార్త :** యడ్లపాడు గ్రామంలో నిర్వహించుతున్న శ్రీ అద్దంకి నాంచారమ్మ తల్లి కొలుపులు చివరి అంకంకు చేరుకున్నాయి. గురువారం చివరి రోజు కావటంతో యడ్లపాడు వంశీయులు అయిన యడ్లపాటి శ్రీరామూర్తి కుమారు లైన యడ్లపాడు రమేష్‌బాబు, శ్రీనివాసరావు, రమణమూర్తిలు కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకొని అమ్మవారికి పొంగలి నైవేద్యం సమర్పించి ప్రత్యేక పూజ లు నిర్వహించారు. శ్రీ అద్దంకి నాంచారమ్మ తల్లి కొలుపులు శాస్త్రోక్తంగా కొనసాగుతున్నాయి. కమిటీ సభ్యుల అధ్వర్యంలో ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తు న్నారు. అమ్మవారి ఉత్సవ విగ్రహాలను ప్రతి రోజు రాత్రిపూట డప్పు వాయిద్యాలతో బండిపై ఊరేగింపు నిర్వహించుతున్నారు.



# నారా లోకేష్‌ను కలసిన రాష్ట్ర మాజీ కార్యదర్శి అప్పారావు

**యడ్లపాడు, అగస్టు 25, ప్రభాతవార్త :** తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను మండల పరిధిలోని ఉన్నవ గ్రామానికి చెందిన పార్టీ తెలుగు యువత రాష్ట్ర మాజీ కార్యదర్శి కుర్రా అప్పారావు బుధవారం కలవటం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా అయన వివరిస్తూ ప్రస్తుతం గ్రామ స్థాయి నుండి నియోజక వర్గ స్థాయి వరకు ఉన్న పార్టీ పరిస్తితులు తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించటం జరిగిందని, రాబోయే రోజులలో పార్టీ బలోపేతానికి గ్రామస్థాయి నుండి తీసుకోవల్సిన పలు అంశాలపై చర్చించామని తెలిపారు. యువతను పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనే విధంగా అవలంబించాల్సిన అవసరం ఉందని, నాయకులు అప్రమత్తంగా ఉండి ప్రజలతో మమేకమై రానున్న ఎన్నికలకు సిద్దంగా ఉండేవిధంగా నాయకులు కార్యాచరణ రూపొందించుకోవాలని సూచించటం జరిగిందన్నారు.



# శ్రీఅద్దంకి నాంచారమ్మ తల్లికి ప్రత్యేక పూజలు

**యడ్లపాడు, అగస్టు 25, ప్రభాతవార్త :** మండల కేంద్రం యడ్లపాడు గ్రామంలో జరుగుతున్న శ్రీ అద్దంకి నాంచారమ్మ తల్లి కొలుపుల సందర్భంగా అక్కడ జరుగుతున్న పూజా కార్యక్రమాలలో మాజీ



శ్రీ అద్దంకి నాంచారమ్మ తల్లికి పూజలు నిర్వహించిన మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు

మంత్రి టిడిపి పార్టీ ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు గురువారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఇక్కడికి విచ్చేసే వందలాది మంది ప్రజలతో పాటు రాష్ట్రంలోని ప్రజలు అమ్మవారి దీవెనలతో సుఖ సంతోషాలతో అనందంగా జీవించాలని కోరుకుంటున్నాన్నారు. విచ్చేసిన భక్తులందరికీ అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఎమ్ నాగేశ్వరరావు, కువైట్ కరిముల్లా, రామారావు, పోపూరి వెంకయ్య, పోపూరి శివరామకృష్ణ తదితర గ్రామ పెద్దలు, నాయకులు పాల్గొన్నారు.

# పత్తిలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

**యడ్లపాడు, అగస్టు 25, ప్రభాతవార్త :** మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామంలోని ప్రత్తి పొలాలను స్థానిక మండల వ్యవసాయాధికారిణి సిహెచ్ సరిత, సీనియర్ సైంటిస్టు డాక్టర్ సిహెచ్ శ్రీలతవాణి, డిఎటిటి కోఆర్డినేటర్ డాక్టర్ జి కిషోర్‌బాబు, అర్ఎడబ్లూఇపి విద్యార్దినులతో కలసి



ప్రత్తి పంటను పరిశీలిస్తున్న అధికారుల బృంధం

గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు వివరిస్తూ ప్రస్తుతం పత్తిలో రసం పీల్చేపురుగు ఉధృతి తక్కువగా ఉందని, పంట 50నుండి55రోజుల దశలో ఉందని, అయితే గుడ్డిపువ్వులు ఉన్నట్లు గమనించటం జరిగిందని, ఇవి పంటలో పది శాతం ఉన్నట్లు గమనించినట్లు అయితే వెంటనే సస్యరక్షణ చర్యలు చేపట్టాలన్నారు. వీటి నివారణకు అయిదు శాతం కషాయం లేదా ప్రొఫెనోఫాస్ 2.0ఎమ్ఎల్ లీటరు నీటిలో లేదా ధమోడి కార్ట్ 1.5గ్రాములు లీటరులు నీటిలో లేదా క్లోరిఫైరిఫాస్ 2.5ఎమ్ఎల్ ఒక లీటరు లేదా క్వినాల్‌ఫాస్ 2.5ఎమ్ఎల్ ఒక లీటరు నీటిలో మార్చి మార్చి పిచికారి చేయాలన్నారు. పంట నమోదు విదానాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించటం జరిగిందన్నారు. పంట నమోదు ద్వారా క్రాఫ్ ఇన్సూరెన్స్, పంట నష్టం పరిహారాలు, మద్దతు ధర వంటి ప్రభుత్వ పధకాలు రైతులకు అందుతాయన్నారు.

# ప్రభుత్వాలు మహిళల భద్రతలను విస్మరిస్తున్నాయి

**: వివిధ పార్టీల మహిళా నేతలు**

**చిలకలూరిపేట, ఆగస్టు25,ప్రభాతవార్త:** దేశంలో, రాష్ట్రంలో మహిళలపై దాడులు, హింస, సామూహిక అత్యాచారాలు రోజు రోజుకు పెరిగిపోతున్నాయని ఎపి మహిళా సమాఖ్య ఏరియా కార్యదర్శి చెరుకుపల్లి నిర్మల ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం సిపిఐ కార్యాలయంలో అఖిలపక్ష మహిళా నాయకులతో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన నిర్మల మాట్లాడుతూ మహిళలు శ్రమదోపిడితో పాటు లైంగిక వేదింపులకు గురిఅవుతున్నారని విమర్శించారు. మహిళా అభ్యుదయమే ధ్యేయం అంటూ నాయకులు ఓట్లకోసం హామీలు ఇచ్చి గెలిచి గద్దెనెక్కి మహిళల భద్రతను విస్మరిస్తున్నారని ఆమె ఆరోపించారు. యంపి మాధవ్ నగ్న వీడియో వ్యవహారం మహిళలను అవమానపరిచేలా, వారి ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేల ఉందని, యంపి మాధవ్ వ్యవహారంలో ప్రభుత్వ వైఖరి నిమ్మకు నీరెత్తినట్లు ఉందని ఆమె విమర్శించారు. ఇంతవరకు రాష్ట్ర ప్రభుత్వం మాధవ్‌పై చర్యలు తీసుకోకపోవటం సిగ్గుచేటన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు షేక్ కరిమూన్, టిడిపి మహిళా నాయకులు వనితాబాయి, అనితాబాయి, ఆర్ పద్మలు పాల్గొని ప్రసంగించారు.



# బాపట్ల జిల్లా వార్త



● వేమూరు ● రేపల్లె ● బాపట్ల ● పర్చూరు ● అద్దంకి ● చీరాల



# డిమాండ్‌ను బట్టి పంట పండిస్తే వ్యవసాయం లాభసాటి

**-తెలంగాణ వ్యవసాయశాఖా మంత్రి నిరంజన్‌రెడ్డి**

**కొల్లిపర,అగస్టు 25 ప్రభాతవార్త:** రైతులు ప్రజల అవసరాలకు అణుగుణంగా మార్కెట్‌లో ఉన్న డిమాండ్‌ను బట్టి పంట లను పండిస్తే వ్యవసాయ రంగాన్ని లాభసాటిగా మార్చుకోవచ్చని తెలంగాణ వ్యవసాయశాఖా మంత్రి నిరంజన్‌రెడ్డి అన్నారు.గురువారం గుంటూరు జిల్లా కొల్లిపర మండలం వల్లభాపురంలో రైతులు నూతన వ్యవసాయ పద్దతుల ద్వారా పండించిన ఉద్యాణవన పంటలను ఆయన రైతులతో..వ్యవసాయాధికారులతో కలసి పరిశీలించారు. రైతులను..అధికారులను ఈ ప్రాంతంలో ఏఏ పంట లను పండిస్తారు...పంటలు పండటానికి ఎలాంటి చర్యలు తీసుకుంటారు..దిగుబడులు ఎలా వస్తున్నాయి. .ప్రభుత్వ పరంగా పంట దిగుబడులు పెంచేందుకు వ్యవసాయశాఖ ఎలాంటి సూచనలు.. సలహాలు ఇస్తుందని తదితర అంశాలపై అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో నిరంజన్‌రెడ్డి మాట్లాడుతూ రాబోయే రోజుల్లో భారతదేశంలో ఆహార ఉత్పత్తులు పండించే వ్యవసాయ రంగానికి గొప్ప భవిష్యత్తు ఉందన్నారు.వాతావరణం అనుకూలంగా లేనప్పుడు పంట మార్పిడి విధానాన్ని రైతులు అవలంభించాలన్నారు.ఈ ప్రాంతాలలో రైతులు పండించే పంటలను రైతుల యొక్క అభిప్రాయాలను అధ్యయనం చేయటానికి రావటం జరిగిందన్నారు.భారతదేశంలో 5,6 రాష్ట్రాల్లోనే అన్ని రకాల పంటలు పండించే పరిస్థితి ఉందన్నారు .పంటలను పరి శీలించటం ద్వారా తెలంగాణకు కూడా ఉపయోగం ఉంటుంద న్నారు.కేంద్రంలో ప్రభుత్వం ఉన్న వ్యవసాయం మీద సమగ్రమైన విధానం కలిగి ఉండాలన్నారు. రైతులు ఏ ఏ పంటలు పండించాలి..మార్కెటింగ్ వ్యవస్థపై కేంద్ర ప్రభుత్వం దృష్టి పెట్టాలన్నారు.ప్రపంచ దేశాలకు ఆహార ఉత్పత్తులు అందించే శక్తి సామర్థ్యాలు భారతదేశానికి మాత్రమే ఉన్నాయ న్నారు. తెలంగాణలో వరి పండితే చాలు అన్న పరిస్థితి నుంచి వరి వద్దు అన్న పరిస్థితి ఏర్పడిందన్నారు. భారతదేశం వ్యవసాయ ఉత్పత్తుల విషయంలో అగ్రస్థానంలో ఉండే అవకాశం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి వెంకట్రావు,ఎంపిడిఓ శ్రీనివా సులు,జిల్లా వ్యవసాధికారి వెంకటేశ్వర్లు,జిల్లా ఉద్యాణవన శాఖాధికారి సుజాత,మాజీ ఎంపీటీసీ భీమవరపు సంజీవరెడ్డి,రైతులు లంకిరెడ్డి విజయభాస్కరరెడ్డి, మాకిరెడ్డి శివరామిరెడ్డి,శిరసాని రామిరెడ్డి,ఆళ్ళ సాంబిరెడ్డి పాల్గొన్నారు.



.సమావేశంలో మాట్లాడుతున్న తెలంగాణ వ్యవసాయశాఖా మంత్రి నిరంజన్‌రెడ్డి

# సకాలంలో రేషన్ పంపిణీ చేయాలి

**- తహాశీల్దార్ శ్రీకాంత్ కేదార్నాధ్**

**పొన్నూరు, ఆగస్టు 25,ప్రభాతవార్త:** చౌకధరల దుకాణదారులు, ఎండియు ఆపరేటర్లు సమన్వయంతో పనిచేసి సకాలంలో కార్డుదారులకు రేషన్ ఇచ్చే విధంగా కృషి చేయాలని తహాశీల్దార్ ఎస్.శ్రీకాంత్ కేదార్నాధ్ ఆదేశించారు. స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో గురువారం జరిగిన డీలర్లు, ఎండియు ఆపరేటర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఫిర్యాదులు రాకుండా డీలర్లు, ఎండియు ఆపరేటర్లు చూసుకోవాలన్నారు. విధుల్లో అలసత్వం వహిస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. సీఎస్‌డిటి కంటె భువనేశ్వరి మాట్లాడుతూ ప్రభుత్వం సరఫరా చేస్తున్న అన్ని నిత్యావసరాలకు డీలర్లు తప్పని సరిగా డిడిలు తీయాలని ఆదేశించారు. డీలర్లు సెలవులు పెట్టే సందర్భంలో అనుమతి తీసుకోవాలన్నారు. ప్రతి ఆపరేటర్ రోజుకు సుమారు 100కార్డులకు రేషన్ ఇచ్చే విధంగా కృషి చేయాలన్నారు. ఉదయం 7గంటల నుంచి 8గంటల మధ్య తప్పని సరిగా రేషన్ పంపిణీ ప్రక్రియను ప్రారంభించాలన్నారు. సమావేశంలో డీలర్లు, ఆపరేటర్లు పాల్గొన్నారు.



డీలర్ల సమావేశంలో మాట్లాడుతున్న తహాశీల్దార్ ఎస్.శ్రీకాంత్ కేదార్నాధ్ తదితరులు

# వైకాపా ప్రభుత్వానికి బుద్ధి చెప్పండి

**పొన్నూరు, ఆగస్టు 25,ప్రభాతవార్త:** ప్రజలపై విపరీతమైన పన్ను భారాన్ని మోపి ఆనందాన్ని పొందుతున్న వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు బుద్ది చెప్పాలని వ్యవసాయ మార్కెట్‌యార్డు మాజీ ఛైర్మన్ మాదల వెంకేటశ్వర్లు పిలుపు నిచ్చారు. మండల పరిధిలోని కొండముది, ఆలూరు గ్రామాల్లో గురువారం టిడిపి ఆధ్వర్యంలో జరిగిన జగన్మోహనరెడ్డి బాదుడే బాదుడు కార్యక్రమంలో భాగంగా గ్రామంలో పర్యటించారు. ఇంటింటికి తిరిగి ప్రభుత్వ వైఫల్యాలకు సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేశారు. జగన్మోహనరెడ్డి ఇచ్చి వాగ్దానాలకు, చేసే పనులకు పొంతన లేకుండా పోయిందన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించేవారిపై, ప్రతిపక్ష పార్టీలపై కేసులు బనాయించడం, భయభ్రాంతులకు గురిచేయడం వంటి వాటికి పాల్పడుతున్నారన్నారు. రాజధాని అభివృద్ధిలో వైకాపా పూర్తిగా విఫలమైందన్నారు. ఇళ్ళ నిర్మాణంలో పూర్తిగా చేతులెత్తేసిందన్నారు. ప్రభుత్వం ఇచ్చే ఆర్ధిక సహాయం ఇంటి నిర్మాణానికి ఏ విధంగా సరిపోతుందని ప్రశ్నించారు. రానున్న రోజుల్లో వైకాపాను ఓడించేందుకు ప్రజలంతా సిద్దంగా ఉన్నారన్నారు. ప్రజలు కూడా ప్రభుత్వం చేస్తున్న అనాలోచిత, ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం చేయడం, ఆలోచన చేయడం వంటివి చేయాలన్నారు. కార్యక్రమంలో బొర్రు రామారావు,బండ్లమూడి బాబూరావు, ఆశీర్వాదం, ఫైరోజ్‌ఖాన్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



బాదుడే బాదుడు కార్యక్రమంలో ఇంటింటికి తిరిగి కరపత్రాలను పంపిణీ చేస్తున్న టిడిపి నాయకులు

# సీఎస్‌డిటీగా భువనేశ్వరి

**పొన్నూరు, ఆగస్టు 25,ప్రభాతవార్త:** పొన్నూరు నియోజకవర్గ సివిల్ సప్లయిస్ డిప్యూటీ తహాశీల్దార్‌గా కంటె భువనేశ్వరి ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. గుంటూరు డిఎస్‌ఓ కార్యాలయంలో పనిచేస్తూ ఇక్కడికి బదిలీపై వచ్చారు. సుమారు గత మూడేళ్ళుగా ఈ పోస్టు ఖాళీగా ఉండడంతో ఉన్నతాధికారులు స్పందించి ఎట్టకేలకు భర్తీ చేశారు. ఈ సందర్భంగా భువనేశ్వరి మాట్లాడుతూ పొన్నూరు, చేబ్రోలు, పెదకాకాని మండలాల పరిధిలో రేషన్‌కు సంబంధించిన సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు డీలర్లు, ఎండియు ఆపరేటర్ల సమయపాలన పాటిస్తూ కార్డుదారులకు నిత్యావసరాలను సకాలంలో పంపిణీ చేసే విధంగా చూస్తానని చెప్పారు. కార్డుదారులు వారి సమస్యలను తమకు విన్నవించుకోవచ్చని చెప్పారు.



# రైతు ప్రయోజనాలే ధ్యేయంగా పనిచేయాలి

**పొన్నూరు, ఆగస్టు 25,ప్రభాతవార్త:** రైతు ప్రయోజనాలే ధ్యేయంగా అధికారులు, సిబ్బంది పనిచేయాలని తహాశీల్దార్ ఎస్.శ్రీకాంత్ కేదార్నాధ్ ఆదేశించారు. స్థానిక తహాశీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ, వ్యవసాయ శాఖ, ఉద్యాన శాఖాధికారులు, సిబ్బందితో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. శాఖల మధ్య సమన్వయంతో పనిచేస్తే సత్ఫలితాలు పొందవచ్చ న్నారు. ప్రతి రైతుకు సంబంధించిన ఈ క్రాప్ బుకింగ్(పంట నమోదు) తప్పని సరిగా చేయాలన్నారు. రైతులకు సంబంధించిన పంట నమోదు చేసినట్లయితే ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు రైతులకు ప్రయోజనం చేకూరుతుందన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని విఆర్వోలు, విఎఎలు, విహెచ్ఎలు పనిచేయాలన్నారు. ప్రతి ఒక్కరూ సమన్వయం చేసుకొంటూ లక్ష్యాన్ని పూర్తి చేయాలని ఆదేశించారు. విధుల్లో అలసత్వం వహిస్తే ఉన్నతాధికారులు తీసుకొనే చర్యలకు బాధ్యులు కావాల్సి వస్తుందని హెచ్చరించారు. సమావేశంలో మండల వ్యవసాయాధికారి దేగల వెంకట్రామయ్య, ఉద్యానశాఖాధికారి పీటా ఉష, మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ఆనందరావు పాల్గొన్నారు.



వ్యవసాయశాఖ,రెవెన్యూ, ఉద్యానశాఖాధికారులతో మాట్లాడుతున్న తహాశీల్దార్ శ్రీకాంత్ కేదార్నాధ్

# స్వామివారికి వెండి-బంగారు పుష్పలమాలలు సమర్పణ

**పొన్నూరు, ఆగస్టు 25,ప్రభాతవార్త:** మండల పరిధి వడ్డిముక్కల గ్రామంలో వేంచేసియున్న శ్రీ సీతాలక్ష్మణ హనుమత్ సమేత శ్రీ కోదండరామస్వామివారికి భక్తులు సువర్ణ రజిత(బంగారు-వెండి)తో కూడిన పుష్పమాలలను సమర్పించారు. భక్తులు నూతనంగా సమర్పించిన బంగారు, వెండి పుష్పమాలలకు సంప్రోక్ష చేసి వాటిని స్వామివారికి అలంకరింపచేశారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, విశేషార్చనలు నిర్వహించారు. అర్చకులు చిలకపాటి వీరరాఘవాచార్యులు, చిలకపాటి దేవరాజస్వామి పూజాధికార్యక్రమాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. భక్తులకు తీర్థప్రసాద వినియోగం జరిగింది. కార్యక్రమంలో కమిటి సభ్యులు పాల్గొన్నారు.



# కుప్పం సంఘటన బాధ్యులపై చర్యలు తీసుకోవాలి

**పొన్నూరు, ఆగస్టు 25,ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రతిపక్ష నేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పట్ల కుప్పంలో వైకాపా రౌడీలు ప్రవర్తించిన తీరు ఆక్షేపణీయమని టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు బొర్రు రామారావు ఆందోళన వ్యక్తం చేశారు. కుప్పంలో చంద్రబాబు నాయుడు పర్యటన సందర్భంగా ఏర్పాటు చేసిన ప్లెక్సీలను చింపివేయడం, వాటిని విరగకొట్టడం వంటివి చూస్తే వైకాపా రౌడీలు ఏ విధంగా రెచ్చిపోయారో అర్థమవుతుందన్నారు. వైకాపా రౌడీల ఆగడాలను చూస్తుంటే మనం ప్రజాస్వామ్యంలో ఉన్నామా? అనే అనుమానం కలుగుతుందన్నారు. పోలీసులు కూడా ప్రేక్షక పాత్ర వహించడం సిగ్గుచేటన్నారు. ఈ సందర్భంగా నాయకులు కుప్పలంలో జరిగిన తీరును ఎండగట్టారు. ఇదేమి రాజ్యం...ఇదేమి రాజ్యం....దొంగల రాజ్యం...దోపిడి రాజ్యం...అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు. సీఎం డౌన్...సీఎం డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. కుప్పంలో జరిగిన సంఘటనకు బాధ్యులైనవారిపై చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో రా ష్ట్ర వ్యాప్తంగా ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీనారాయణచౌదరి, చలమశెట్టి సీతారామయ్య, బండ్లమూడి బాబూరావు, ఫైరోజ్‌ఖాన్, మున్నంగి సుబ్బారెడ్డి, ఎద్దు సోంబాబు కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.



కుప్పంలో జరిగిన సంఘటపై టిడిపి నాయకులు నిరసన ప్రదర్శన చేస్తున్న దృశ్యం

# నాడు-నేడు పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

**పొన్నూరు, ఆగస్టు 25,ప్రభాతవార్త:** మనబడి నాడు-నేడు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని మండల విద్యాశాఖాధికారి రుద్రపాటి శోభాచంద్ ఆదేశించారు. మండల పరిధి మాచవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను గురువారం తనిఖీ చేశారు. నాడు-నేడు పేజ్-2 కింద జరుగుతున్న పనులను ఆయన పరిశీలించారు. ప్రస్తుతం ఏ మేరకు పనులు పూర్తయ్యాయన్న విషయాన్ని ఆయన స్వయంగా పరిశీలించారు. మధ్యాహ్న భోజన పథకాన్ని ఆయన పరిశీలించారు. విద్యార్థులకు ప్రభుత వ్వం ప్రకటించిన మెనూ ప్రకారం ఆహార పదార్థాలను అందించాలని ఆదేశించారు. మెనూను పరిశీలించారు. విద్యార్థుల హాజరు శాతాన్ని, భోజన పథకంతో సరిచూశారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. పాఠశాలలో జరుగుతున్న పనులు, విద్యార్థుల హాజరు, ఎఫ్ఎ-1 పరీక్షలకు సంబంధించిన సిలబస్, ఇప్పటి వరకు అయినటువంటి సిలబస్ గురించి ప్రధానోపాధ్యాయురాలు గోగినేని సుమతి వివరించారు.



నాడు నేడు పనులు పరిశీలిస్తున్న మండల విద్యాశాఖాధికారి శోభాచంద్

# గ్రంథాలయాల అభివృద్ధికి పరిషత్ కృషి చేయాలి

**పొన్నూరు, ఆగస్టు 25,ప్రభాతవార్త:** తరతరాల విజ్ఞానాన్ని అందించే గ్రంథాలను, గ్రంథాలయాలను పరిరక్షించాల్సిన బాధ్యత రాష్ట్ర గ్రంథాలయ పరిషత్‌పై ఎంతైనా ఉందని ప్రముఖ కవి, విద్యావేత్త డాక్టర్ కత్తి పద్మారావు సూచించారు. రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ ఛైర్మన్ మందపాటి శేషగిరిరావు గురువారం స్థానిక లుంబినీవనంలో డాక్టర్ కత్తిపద్మారావును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గ్రంథాలయ పరిషత్ ఆధ్వర్యంలో గ్రంథాలయాల పున : అభివృద్ధికి తీసుకొంటున్న చర్యల గురించి కత్తిపద్మారావుకు మందపాటి వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో డిజిటల్ లైబ్రరీలను ఏర్పాటు చేసే దిశగా అడుగులు వేస్తున్నామని, అందుకు సంబంధించి స్థలాల సేకరణ జరుగుతుందని మందపాటి చెప్పారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి గ్రంథాలయాల అభివృద్ధికి, డిజిటల్ గ్రంథాలయాల స్థాపనకు చిత్తశుద్ధితో నిధులు విడుదల చేసేందుకు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. ఇప్పటికే రాష్ట్రంలో అనేక గ్రంథాలయాలకు నూతన గ్రంథాలను, అవసరమైన పుస్తకాలను కొనుగోలు చేయడం జరిగిందన్నారు. గ్రంథాలయాల పట్ల మక్కువ పెంచుకొనేందుకు పాఠకులకు వివిధ రకాల కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా పద్మారావు పరిషత్ సేవలను మెచ్చుకొన్నారు. మందపాటితో పాటు పౌర గ్రంథాలయ శాఖ డైరెక్టర్ డాక్టర్ ప్రసన్నకుమార్, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ బత్తుల దేవానంద్, పౌర గ్రంథాలయ డిప్యూటీ డైరెక్టర్ పీర్ అహ్మద్, జిల్లా గ్రంథాలయ కార్యదర్శి శ్రీనివాసరెడ్డి, సాయి తదితరులున్నారు.



# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

## ఉచిత వైద్య శిబిరం ప్రారంభం

**నరసరావుపేట టౌన్, జూలై26 ప్రభాతవార్త :** శ్రీదత్త సూపర్ స్పెషాలిటీ హాస్పటల్‌లో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని శుక్రవారం ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి వైద్యశాల ఛైర్మన్ డాక్టర్ గార్లపాటి కృష్ణకాంత్, రాష్ట్ర బులియన్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు కపలవాయి విజయ్‌కుమార్, హాస్పటల్ డైరెక్టర్ డాక్టర్ గార్లపాటి జ్ఞానేశ్వరి, డాక్టర్ గజ్జల మహేశ్వరరెడ్డి, నవీన్‌కుమార్, మహేశ్వరరావు, మణికంఠ, సురేష్, తేజస్వి పాల్గొన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి మాట్లాడుతూ పల్నాడు జిల్లాలో అన్ని వైద్య విభాగాలలో శ్రీదత్త వైద్యశాల ఆధ్వర్యంలో అత్యుత్తమ సేవలు అందించడం సంతోషమన్నారు. డాక్టర్ గార్లపాటి కృష్ణకాంత్ మాట్లాడుతూ గుండె, బిపి,షుగర్, మెదడు, నరాలు, కిడ్నీ, ఊపిరితిత్తుల విభాగాలలో అత్యుత్తమ సేవలు అందిస్తున్నామన్నారు. శిబిరంలో 400 మంది రోగులు తొలి రోజున హాజరై వైద్యసేవలు పొందారని వివరించారు.



వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి

## అదనపు తరగతి గదులకు భూమిపూజ

**దుర్గి, ఆగస్టు 26, ప్రభాతవార్త :** ఓబులేశునిపల్లె కోటాసైదయ్య జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణానికి శుక్రవారం భూమిపూజ జరిగింది. నాడు-నేడు పథకం క్రింద రూ.26లక్షలతో నిర్మించనున్న రెండు అదనపు తరగతి గదులకు భూమిపూజ చేశారు. కార్యక్రమంలో ఎంపిపి ఏచూరి సునీతాశంకర్, గ్రామ సర్పంచ్ ఉన్నం రమణ వెంకటేశ్వర్లు/పెద్దబ్బాయి/, మార్కెట్‌యార్డు ఛైర్మన్ వెలిదండి గోపాల్, జెడ్పిటిసి సభ్యులు శెట్టిపల్లి యలమంద, ఎగటీల బుచ్చిబాబు, కోటా హనుమంతురావు, గుండా వెంకట్రామయ్య, గూడా కోటేశ్వరరావు, పాఠశాల పేరెంట్స్ కమిటి ఛైర్మన్, పాఠశాల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర వ్యాప్తంగా అన్న క్యాంటిన్లను ప్రారంభించాలి

### - చంద్రబాబుపై దాడి దుర్మార్గం : నాగోతు శౌరయ్య

**నకరికల్లు, జూలై26 ప్రభాతవార్త :** రాష్ట్ర వ్యాప్తంగా అన్న క్యాంటిన్లను ప్రారంభించాలని, మాజీ సిఎం చంద్రబాబుపై దాడి దుర్మార్గమని నకరికల్లు మాజీ ఎంపిపి, సత్తెనపల్లి నియోజకవర్గ నాయకులు నాగోతు శౌరయ్య అన్నారు. శుక్రవారం ఆయన కార్యాలయంలో మాట్లాడారు. పేద ప్రజలకు అన్నం పెట్టే క్యాంటిన్లను తొలగించి ప్రభుత్వం కుట్రకు పాల్పడిందన్నారు. కుప్పం నియోజకవర్గంలో మాజీ సిఎం పర్యటనను అడ్డుకోవడం, కార్యకర్తలపై దాడులకు పాల్పడటం దారుణమన్నారు. ధరలు పెరిగిన ప్రస్తుత తరుణంలో పేదలకు తక్కువ ధరకు భోజనాన్ని అందించే అన్న క్యాంటిన్ల నిర్వహణను ప్రభుత్వమే రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. అది చేయకపోగా తెలుగుదేశం పార్టీ నిర్వహించేందుకు ముందుకు వస్తే ఎందుకు అడ్డుకుంటున్నారని ప్రశ్నించారు. రాష్ట్రానికి 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా సేవలందించిన చంద్రబాబుకు రక్షణ కల్పించలేని ప్రభుత్వం సిగ్గు పడాలన్నారు. రాజకీయాలు మానుకొని ఇటువంటి సమాజ సేవ కార్యక్రమాలకు అడ్డు తగలవద్దని, టిడిపికి సహకరించాలని మాజీ ఎంపిపి నాగోతు శౌరయ్య కోరారు.

## కోటప్పకొండలో త్రికోటేశ్వరస్వామి, నందీశ్వరునికి మహాభిషేకం

**నరసరావుపేట టౌన్, జూలై26 ప్రభాతవార్త :** మండలంలోని ప్రముఖ శైవక్షేత్రమైన కోటప్పకొండలో శుక్రవారం శ్రీ త్రికోటేశ్వరస్వామి, నందీశ్వరునికి శుక్రవారం కన్నుల పండుగగా ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. వివరాలను ఆలయ ఈఓ వేమూరి గోపి తెలియజేశారు. దక్షిణామూర్తి స్వరూపమైన త్రికోటేశ్వరస్వామి చెంత ఉన్న నందీశ్వరునికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించామన్నారు. శ్రావణమాసం మాస శివరాత్రి రోజున మహా శివునికి అత్యంత ప్రీతికరమైన రోజు అన్నారు. నందీశ్వరునికి వివిధ రకాల పూలు, పూజా ద్రవ్యములతో అభిషేకం చేయడం జరిగిందన్నారు. ఈ ఆనవాయితీని ప్రతి మాస శివరాత్రి రోజున నిర్వహిస్తామన్నారు. నందీశ్వరునికి అభిషేకం చేసే సమయంలో రెండు గంటల పాటు వర్షం కురిసిందని ఇది శుభ సూచికమన్నారు. కార్యక్రమంలో ఈవో వేమూరి గోపి దంపతులతో పాటు ఆలయ సూపరింటెండెంట్ నాగిరెడ్డి, అర్చకులు పాల్గొన్నారు.



## మదర్‌థెరిస్సాకు జనసేన నాయకుల నివాళి

**నరసరావుపేట టౌన్, జూలై26 ప్రభాతవార్త :** జనసేన పార్టీ నాయకులు సయ్యద్ జిలానీ, జివిఎస్ ప్రసాద్, అద్దేపల్లి ఆనంద్, గుప్తా శ్రీకాంత్, షేక్.అష్రూఫ్, సోము, సాంబ, వంశీ, శ్రీను, రాముడు ఆధ్వర్యంలో శుక్రవారం మదర్‌థెరిస్సాకు ఘనంగా నివాళులర్పించారు. పార్టీ కార్యాలయం లోనూ, మారెక్కట్ సెంటర్‌లోనూ ఈ కార్యక్రమం జరిగింది. నాయకులు మాట్లాడుతూ విదేశాలలో జన్మించి భారతదేశానికి వచ్చి కొల్‌కత్తాలో 1950లో మిషనరీ ఆఫ్ ఛారిటీ సంస్థను ఆమె నెలకొల్పారని తెలిపారు. పేద ప్రజలకు, రోగులకు విశేషమైన సేవలు అందించారన్నారు. భారత ప్రభుత్వం నోబుల్ శాంతి బహుమతిని, భారతరత్నా అవార్డులను ఇచ్చి గౌరవించడం జరిగిందని వారు తెలిపారు.



మదర్‌థెరిస్సాకు నివాళులర్పిస్తున్న జనసేన నాయకులు

## తిలక్ పాఠశాలలో విద్యార్థుల కొరకు రూ.40 వేలు ఆర్థికసాయం

**నరసరావుపేట, జూలై26 ప్రభాతవార్త :** ప్రకాష్‌నగర్‌లోని తిలక్ పాఠశాలలో చదివిద్దాం ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థుల కొరకు రూ.40 వేలు ఆర్థికసాయం శుక్రవారం అందించారు. అదే విధంగా ఎంఎస్‌ఇ చదువుతున్న తేజ అనే విద్యార్థికి రూ.5వేలు ఆర్థిక సహాయం చేశారు. ట్రస్ట్ ప్రతినిధులు మోరా ఉమాప్రతాప్‌రెడ్డి, మోరా ప్రతాప్‌రెడ్డి, సంగ్రామ్, కొత్త ప్రభాత్, డాక్టర్ కొత్త సాహితీ, ఉమాదేవి, ఏఏ మధుకుమార్, ప్రసన్న, హెచ్‌ఎం నరసింహారావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు మంచి పౌరులుగా ఎదగాలన్నారు. శాస్త్ర సాంకేతిక రంగాలలో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు.

## మాజీమంత్రి కాసు పర్యటన

**నరసరావుపేట, జూలై26 ప్రభాతవార్త :** మాజీమంత్రి కాసు వెంకట కృష్ణారెడ్డి శుక్రవారం పట్టణంలో పర్యటించారు. కపలవాయి మాలతీకుమారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనారోగ్యంతో మృతిచెందిన తిరుమల కార్ ట్రావెల్స్ అధినేత భవనం కొండారెడ్డికి నివాళులర్పించారు. వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అదే విధంగా రెడ్డినగర్‌కు చెందిన వెన్నా చిన్నపరెడ్డిని పరామర్శించారు. కార్యక్రమంలో కాసు వెంకట కృష్ణారెడ్డి వెంట నాయకులు భవనం రాఘవరెడ్డి, కానాల చెంచిరెడ్డి, యన్నం రవీంద్రరెడ్డి, బ్రహ్మారెడ్డి తదితరులు ఉన్నారు.



## మదర్‌థెరిస్సా జయంతి సందర్భంగా అన్నదాన కార్యక్రమం

**చిలకలూరిపేట, ఆగస్టు26,ప్రభాతవార్త:** మదర్ థెరిస్సా 112వ జయంతి మరియు చుక్కా విన్సెంట్‌పాల్ జన్మదినం సందర్భంగా యంగ్‌మెన్ క్రిష్టియన్ అసోసియేషన్ అధ్వర్యంలో పట్టణంలోని బాపూజి వృద్ధాశ్రమంలో శుక్రవారం వృద్ధులకు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హజరైన ఆర్‌సియం చర్చి ఫాధర్ పి మరియదాసు మాట్లాడుతూ మదర్ థెరిస్సా సేవానిరతిని కొనియాడారు. వైయంసిఏ గౌరవ అధ్యక్షుడు చుక్కా విన్సెంట్‌పాల్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వృద్ధులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైయంసిఏ చిలకలూరిపేట సంస్థ భాద్యుడు రామమోహన్‌రావు, బాపూజి ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ మురికిపూడి ప్రసాద్, సభ్యురాలు దాసరి సంధ్య, మరియు మర్దు, దాసు తదితరలు పాల్గొన్నారు.



## ఉపాధి, ఉద్యోగ అవకాశాల కల్పనే లక్ష్యంగా ప్రభుత్వ అడుగులు

**నరసరావుపేట, జూలై26 ప్రభాతవార్త :** రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాల కల్పనే లక్ష్యంగా ప్రభుత్వం అడుగులు వేస్తుందని జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్, ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం స్ధానిక టౌన్‌హాల్లో మెగా జాబ్‌మేళా కార్యక్రమంలో పాల్గొని వారు మాట్లాడారు. నిరుద్యోగ యువతకు శిక్షణ ఇవ్వడంతో పాటు ఉద్యోగాలు కల్పించడం సంతోషమన్నారు. పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేసి వందలాది మందికి ఉద్యోగాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 19 సంస్థలు మెగా జాబ్‌మేళాలో పాల్గొని దరఖాస్తులు స్వీకరించడం జరిగిందన్నారు. మొత్తం 1400 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఏర్పాట్లు జరిగాయన్నారు. ఎంపికైన వారికి నియామకపత్రాలను తక్షణమే అందజేయడం జరుగుతుందని కలెక్టర్ శివశంకర్, ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డిలు వివరించారు. ఈ కార్యక్రమంలో జేసి శ్యామ్‌ప్రసాద్, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి సంజీవరావు, షేక్.బాజీబాబు, కోఆర్డినేటర్ రామాంజనేయులు పాల్గొన్నారు.




సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గోపిరెడ్డి, కలెక్టర్ శివశంకర్, జిల్లా అధికారులు

## సేవకు ప్రతిరూపం మధర్‌థెరిస్సా : కలెక్టర్

**నరసరావుపేట, జూలై26 ప్రభాతవార్త :** సేవకు ప్రతి రూపం మధర్‌థెరిస్సా అని పల్నాడు జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ అన్నారు. శుక్రవారం మదర్‌థెరిస్సా 112వ జయంతి కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం మధర్‌థెరిస్సా వైద్యశాల ఛైర్మన్ డాక్టర్ నాగోతు ప్రకాష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా వైద్య శిబిరం కార్యక్రమంలో పాల్గొన్నారు. వైద్యసేవలను అందిస్తున్న డాక్టర్ ప్రకాష్, వారి సిబ్బందిని అభినందించారు. అనంతరం మాట్లాడుతూ మదర్‌థెరిస్సా హాస్పటల్స్ పేదవర్గాలకు అందుబాటులో ఉండి వైద్యసేవలను అందించడం సంతోషమన్నారు. ఉచిత వైద్య సేవలతో పాటు మందులను అందజేయడం అభినందనీయమని కలెక్టర్ శివశంకర్ అన్నారు. కార్యక్రమంలో రాయల శ్రీనివాసరావు, దుర్గాబాబు, గోదా రమేష్, రవి, రాజారెడ్డి, చలమయ్య తదితరులు పాల్గొన్నారు.



మధర్‌థెరిస్సాకు నివాళులర్పిస్తున్న కలెక్టర్ శివశంకర్, డాక్టర్ నాగోతు ప్రకాష్

## ఓటమి భయంతో టిడిపి వారిపై దాడులు

**నరసరావుపేట, జూలై26 ప్రభాతవార్త :** ఓటమి భయంతోనే తెలుగుదేశం పార్టీ శ్రేణులపై అధికారపార్టీకి చెందిన వారు దాడులు చేస్తున్నారని ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. శుక్రవారం మండలంలోని కొనకంచివారిపాలెం గ్రామంలో టిడిపి నాయకులు పర్యటించారు. ఈ సందర్భంగా డా.అరవిందబాబు మాట్లాడుతూ మాజీ సిఎం చంద్రబాబు పర్యటనను వైకాపా వారు అడ్డుకోవటం, అక్కడ అన్న క్యాంటీన్ ధ్వంసం చేయటం దుర్మర్గంగా ఉందన్నారు. పోలీస్‌లు చంద్రబాబు పర్యటనకు సరైన భద్రత కల్పించలేదని విమర్శించారు. రాష్ట్రాన్ని 14సంవత్సరాలు సిఎంగా సేవలందించిన చంద్రబాబుకు రక్షణ లేకపోతే సామాన్యులకు రాష్ట్రంలో ప్రభుత్వం ఎటువంటి రక్షణ కల్పిస్తుందని ప్రశ్నించారు. అధికారులు, వైకాపా నాయకులు తగిన మూల్యం చెల్లిస్తారని ఈ సందర్భంగా డాక్టర్‌చదలవాడ అరవిందబాబు హెచ్చరించారు. తొలుత గ్రామంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి తెలిపారు.గ్రామంలో పర్యటించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.కార్యక్రమంలోపార్టీనాయకులు కోటేశ్వరరావు, శివప్రసాద్‌తదితరులు పాల్గొన్నారు.



## వినాయకచవితి సందర్భంగా పోలీసుల నియమ నిభంధనలను పాటించాలి

### : రూరల్ సిఐ వై అచ్చయ్య



**చిలకలూరిపేట, ఆగస్టు 26,ప్రభాతవార్త:** మండలాల పరిధిలోని అన్ని గ్రామాలలో వినాయకచవితి సందర్భంగా ఎర్పాటు చేస్తున్న పందిళ్లు, మండపాలు ఎర్పాటు చేసుకోవటానికి సంబందిత మండల పోలీస్‌స్టేషన్‌లో అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని నియోజకవర్గ రూరల్ సిఐ వై అచ్చయ్య శుక్రవారం ఎర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలిపారు. పందిళ్లు,మండపాలు ఎర్పాటుచేసేవారు తప్పనిసరిగా కమిటినీ ఎర్పాటుచేసుకొని ఆ కమిటి వివరాలను పోలీస్‌స్టేషన్‌లో తెలపాలన్నారు. ప్రైవేట్, పంచాయితి స్ధలాలలో విగ్రహాలు పెట్టుకునేవారు తప్పనిసరిగా వారి దగ్గరనుంచి అనుమతి పొందాల్సి ఉంటుందన్నారు. మండపాలలో దీపారాధనల వలను అగ్నిప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. విగ్రహాలను నిమజ్జనం చేసే తేది, సమయం, నిమజ్జనమార్గాన్ని పోలీసులకు తెలియచేయాలి అన్నారు. పందిళ్లలో ఎర్పాటుచేసే స్పీకర్లకు పగలు 55 డెసిబుల్స్, రాత్రి 45 డెసిబుల్స్ ఉండేవిధంగా చూసుకోవాలన్నారు. ఉదయం 6 గంటలనుంచి రాత్రి 10గంటలవరకు మాత్రమే వాటిని ఉపయోగించాలన్నారు. పండుగ రోజునుంచి నిమజ్జనం వరకు జరిగే పూజలు, వేడుకల సందర్బాలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా కమిటి సభ్యులు చూసుకోవాలన్నారు. శాంతియుత వాతావరణంలో ప్రశాంతంగా ప్రజలందరూ వినాయకచవితి పండుగ జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

## ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి

**చిలకలూరిపేట, ఆగస్టు265,ప్రభాతవార్త:** మున్సిపల్ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల తక్షణ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం యుటియఫ్ నాయకులు మున్సిపల్ కమీషనర్ చుక్కల గోవిందరావుకు వినతిప త్రం అందచేశారు. సెప్టెంబరు 3వ తేదీలోగా ఆ సమస్యలను పరిష్కరించకపోతే మున్సిపల్ కార్యాలయం వద్ద ప్రత్యక్షంగా పోరాటానికి దిగుతామని వారు పేర్కొన్నారు. ముఖ్యంగా ఉపాధ్యాయుల యస్‌ఆర్‌లలో మిస్సింగ్ ఎంట్రీలు నమోదుచేయటం, గత కమీషనర్ల కాలంలో పెండింగ్ సంతకాలను అటెస్ట్‌చేసి యస్‌ఆర్‌లను అప్‌డేట్ చేయలని, ఉపాధ్యాయుల యస్‌ఆర్‌లలో పెండింగ్ ఈయల్ నమోదుచేయలని, నమోదు చేసిన సరెండర్‌లీవులను రద్దుపరచి వారి ఈయల్ ఖాతాకు జమచేయాలని, 2022 ఎప్రిల్,మేనెలలో సంబందిత ఉపాధ్యాయుల ఇంక్రిమెంట్లు మంజూరుచేసి ఎరియర్స్ వెంటనే చెల్లించాలని, అందరూ ఉపాధ్యాయుల పియఫ్ ఖాతాలలో నిల్వలను చెల్లించాలి, జిఐయస్, ఎపి జియల్ఐ, అదనపు విద్యార్హతలు, డిపార్ట్‌మెంట్ టెస్ట్‌లనను యస్‌ఆర్‌లో నమోదుచేయాలని, పాఠశాలలో పనిచేస్తున్న స్వీపర్లను యధావిదిగా కొనసాగించాలని కోరుతూ వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా నాయకులు కె శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర సభ్యులు కె తిరుపతిస్వామి, పట్టణ శాఖ నాయకులు కె అరుణ, వై చిట్టిబాబు, డివి కృష్ణబాబు, జె పార్ధసారధి, యన్‌ఆర్ శివయ్య, జి వెంకటేశ్వర్లు, యస్‌కే నజీలాబేగం, యస్‌కే షంషుద్దీన్, యస్‌కె రబ్బాని, యస్‌కె రహమాన్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నాం

**ఈపూరు, ఆగస్టు26, ప్రభాతవార్త:** మండలంలోని ఊడిజర్ల, నల్గొండతండా, అగ్నిగుండాల తండా గ్రామాల్లో గడప-గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు శుక్రవారం పర్యటించారు. ఆయా గ్రామాల్లోని ప్రతి వీధికి, ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలను పలకరించారు. ప్రభుత్వ పరిపాలన వివరించారు. గ్రామాల్లోని సమస్యలను గ్రామాల్లోనే పరిష్కరించాలనే ఉద్దేశ్యంతో గ్రామ సచివాలయ వ్యవస్థను సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టారని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఎటువంటి వివక్ష లేకుండా సంక్షేమ పథకాలు అందిస్తున్నట్లు తెలిపారు. గ్రామాల్లో ఏమైనా సమస్యలు ఉంటే తక్షణమే తన దృష్టికి తీసుకురావాలని అన్నారు. ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం గ్రామంలో నూతనంగా నిర్మించిన అంగన్‌వాడీ భవనాన్ని ప్రారంభించారు. అంగన్‌వాడీ చిన్నారులతో ముచ్చటించి అన్నప్రాసన, అక్షరాభ్యాసం చేయించారు. కార్యక్రమంలో మండలస్థాయి, గ్రామ స్థాయి వైకాపా నాయకులు, కార్యకర్తలు, సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు ు పాల్గొన్నారు.



## వాహనాలను దగ్ధం చేసిన దుండగులు

**వినుకొండ, ఆగస్టు26, ప్రభాతవార్త:** పట్టణంలోని విష్ణుకుండినగర్‌లో గుర్తు తెలియని దుండగులు రెచ్చిపోయారు. విష్ణుకుండినగర్‌లో నివాసం ఉంటున్న వ్యాపారవేత్త రామినిడి రామాంజనేయులు వాహనాలు ఇన్నోవా కారు, బైక్, స్కూటీకి నిప్పు పెట్టి తగులపెట్టారు. ఇంటి ముందు పార్కింగ్ చేసి ఉన్న వాహనాలను తెల్లవారుజామున చూసేసరికి ఖాళీ బూడిదయ్యాయి. విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని పట్టణ సీఐకి సూచించారు.

## అన్నా క్యాంటిన్ కూల్చివేతకు నిరసనగా తెదేపా నాయకుల నిరసన

**క్రోసూరు ఆగష్టు 26 ప్రభాత వార్త :** మండల కేంద్రమైన క్రోసూరులో గురువారం రాత్రి కుప్పంలో అన్నా క్యాంటిన్ ను ధ్వంసం చేసిన వైసీపీ గుండాలను శిక్షించాలని తెదేపా నాయకులు నిరసన ప్రదర్శన చేసారు. తెదేపా అధినేత, మాజి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కుప్పం పర్యటనలో భాగంగా సందర్శించాల్సిన అన్నా క్యాంటిన్ ను వైసీపీ నాయకులు ధ్వంసం చేయడం, తెదేపా బ్యానర్లు, కటౌట్లు ధ్వంసం చేయడం పట్ల పెదకూరపాడు నియోజకవర్గ మాజి ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ ఆదేశాల మేరకు క్రోసూరులోని మేయిన్ రోడ్డులో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజి యార్డు ఛైర్మెనలు ఏపూరి నాగేశ్వరరావు, కాంద్రు కాశయ్య, మండల పార్టీ అధ్యక్షుడు గుడిపాడు భాష, నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షుడు తోకా వెంకట్రావు, గాదె సూర్యనారాయణ, దుద్దుల యోహాను, కొమ్మినేని సతీష్, దూళ్ళ సాంబయ్య, కాంద్రు సాంబశివరావు, రామాంజనేయులు, వల్లాల వెంకటేశ్వర్లు తదితర తెదేపా నాయకులు, కార్యకర్తలు నిరసన తెలిపి అన్నా క్యాంటన్ ను ధ్వంసం చేసినవారిని శిక్షించాలని డిమాండ్ చేసారు.



మేయిన్ రోడ్డులో నిరసన తెలుపుతున్న తెదేపా నాయకులు

## నాడు నేడు పనుల పరిశీలన

**క్రోసూరు ఆగష్టు 26 ప్రభాత వార్త :** మండలంలోని దొడ్లేరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలను శుక్రవారం మండల తహసిల్దార్ బి. శ్రీనివాసరావు, మరియు మండల విద్యాశాఖాధికారి వై.ప్రసాదరావు సందర్శించి నాడు నేడు పనులను మరియు మధ్యాహ్న భోజనంను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాడు నేడు పనులకు కోటి యాభై లక్షల రూపాయలు మంజూరైనట్లు తెలిపారు. నాడు నేడు పనులలో నాణ్యత ఉండాలని త్వరగా పనులు పూర్తి చేయాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు. అదేవిధంగా విద్యార్థులకు పెడుతున్న జగనన్న గోరు ముద్దను పరిశీలించి మెనూ ప్రకారం రుచికరంగా పెడుతున్నట్లు విద్యార్థులను అడిగి తెలుసుకున్నట్లు తెలిపారు.అదేవిధంగా మధ్యాహ్న భోజనంను స్వయంగా కూడా రుచి చూసి సంతృప్తి వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బి. శంకుతల, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



మధ్యాహ్న భోజనంను పరిశీలిస్తున్న తహసిల్దార్, ఎంఈవో

## గులాబి రంగు పురుగు గురించి రైతులకు అవగాహన

**క్రోసూరు ఆగష్టు 26 ప్రభాత వార్త :** క్రోసూరు మండలంలోని పలు గ్రామాల్లో సాగులో ఉన్న పత్తి పైరును లాం శాస్త్రవేత్తలు మరియు కేంద్రం అధికారుల బృందం శుక్రవారం పరిశీలించి రైతులకు పలు సూచనలు చేసినట్లు ఏవో వేణుగోపాల్ తెలిపారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు మాట్లాడుతూ పత్తి పంటలో గులాబి రంగు పురుగు ఉధృతిని గమనించడం జరిగిందని గుడ్డి పూలను బట్టి ఈ పురుగు ఉనికిని తెసుకోవచ్చని తెలిపారు. గులాంబి రంగు పురుగు ఉనికిని గుర్తించడానికి పంటపై ప్రత్యేక నిఘా ఉంచాలని దీనికి గాను ఎకరానికి 4 నుండి 8 లింగాకర్షక బుట్టలు అమర్చి పురుగు ఉనికిని నిర్ధారించుకోవాలని సూచించారు. పురుగు ఆశించిన గుడ్డిపూలను సేకరించి నాశనం చేయాలని తెలిపారు. ట్రకోగ్రామా పరాన్న జీవులను విడుదల చేయాలని సూచించారు. వేప నూనెను పిచికారి చేయడం వల్ల గుడ్లు పొదగకుండా నివారించవచ్చని తెలిపారు. ప్రొపినోఫాస్ 2 మి.లీ లేదా థయోజికార్బ్ 1.5 గ్రా. లీటర్ నీటికి చొప్పున కలుపుకొని పిచికారి చేయాలని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లో పంట తొలి దశల్లో సింథటిక్ పైరిథ్రాయిడ్ మందులను వాడరాదని గట్లపై కలుపులేకుండా నివారించుకోవాలని తెలిపారు. తెల్లదోమ నివారణకు పొలంలో పసుపురంగు డబ్బాలను ఉంచి జిగురు పూసి ఉంచినట్లైయితే దోమలు ఆకర్షించబడి జిరుగుకు అంటుకుని చనిపోతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన శాస్త్రవేత్తలు బి. లక్ష్మి, దయానా; డి.డి.ఎ ఎం.శివకుమారి, ఏడిఏ బి.వి శివకుమారి, ఏవో వేణుగోపాల్, వ్యవసాయశాఖ సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

## వినాయకుని విగ్రహ ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి..

**గురజాల, ఆగస్టు 26, ప్రభాతవార్త,** మండలంలో వినాయక చవితి పండగను పురష్కరించుకుని గణేష్ విగ్రహాల ఏర్పాటు చేసుకునే వారుతప్పనిసరిగా పోలీసు వారి అనుమతి తీసుకొవాలని గురజాల అర్బన్ సిఐ ప్రభాకర్ తెలిపారు.స్దానిక పోలీసు కార్యాలయంలో శుక్రవారంవిలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణేష్ విగ్రహాల ఏర్పాటుకు అనుమతి తీసుకుని,12 అడుగులుమించకుండా ఉండాలన్నారు.ప్రజలకు ఇబ్బంది కరం కానటువంటి ప్రదేశాలలో విగ్రహాలను ఏర్పాటు చేసుకొవాలన్నారు.విద్యుత్ కాంతులకు విద్యుత్ శాఖ అనుమతి తీసుకొవాలని తెలిపారు.మండపం వద్ద సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించుటకు పోలీసు అధికారుల నుండి అనుమతి తీసుకొవాలన్నారు. మండపం వద్ద ఉదయం 6గం..నుండి రాత్రి 10 గం..వరకు పూజలు,భజనలు,మైకులు నిర్వహించుకొవాలని సూచించారు.మండపం వద్ద పగలు 55 డిసిబుల్స్ మించకుండా రాత్రి 45 డిసిబుల్స్ మించకుండా శబ్ద కాలుష్యం నియంత్రించాలని,డిజె లకు అనుమతిలేదని అన్నారు.అన్ని కార్యక్రమాలకు భాద్యత నిర్వాహకులే వహించవలసి ఉంటుందని అన్నారు.మండపాల వద్ద పార్టీ జెండాలు,రాజకీయ నాయకుల ఫోటోలు,హీరోల ఫోటోలు ,ఫ్లెక్సీలు,పార్టీ పరమైన పాటలు పెట్టరాదు.మండపం వద్ద కులాల గురించి,మతాల గురించి మాట్లాడరాదు,నిమజ్జనం రోజున గ్రామం నుండి బయలు దేరి సాయంత్రం 6 గం లోపు నిమజ్జనం జరిగేలా కమిటీ వారు చూసుకొవాలన్నారు.నిమజ్జనం రోజు అనుమతి పొందిన దారి నుండే నిమజ్జన యాత్ర ఉండాలన్నారు.లేని యెడల చట్టరీత్య చర్యలు తీసుకుంటామన్నారు.మండపాల వద్ద అన్ని ఏర్పాట్లు తో పాటు అగ్ని ప్రమాదాల నివారణకు ఇసుక,నీరు డ్రమ్ములతో ఏర్పాటు చేసి జాగ్రత్తలు పాటించాలన్నారు.మద్యపానం సేవించి నిమజ్జనంలో పాల్గొనరాదు.మండపాలు సమీపంలోని పార్దనా మందిరాలు,మసీదులు, పాఠశాలలు,వైద్యశాల వద్ద ఆటంకం కలగకుండా ఏర్పాటు చేసుకొవాలన్నారు.మండపం వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినట్లయితే అనుమతులు రద్దు చేసి,చట్టపరమైన చర్యలు తీసుకొవడం జరుగుతుందన్నారు.మీ సమీపంలో అవాంఛనీ సంఘటనలు జరిగితే సమీపంలోని ఈ క్రింది నెంబర్లకు తెలపాలని అన్నారు.సిఐ 9440796257,ఎస్ఐ లు 7995122014,9440795261 లకు సంప్రదించవలెను.





# 'ది ఘోస్ట్' ట్రైలర్ రిలీజ్

'కింగ్' నాగార్జున అక్కినేని, క్రియేటివ్ డైరెక్టర్ ప్రవీణ్ సత్తారు క్రేజీ కాంబినేషన్‌లో రాబోతున్న చిత్రం 'ది ఘోస్ట్'. హై ఓల్టేజ్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తీర్చిదిద్దుతున్నారు. మునుపెన్నడూ చూడని పాత్రలో పవర్‌ఫుల్ ఇంటర్‌పోల్ ఆఫీసర్‌పాత్రలో నాగార్జున కన్పించనున్నారు.. విడుదలైన రెండు ప్రొమోలు, తమహగనే ప్రేక్షకులను మెస్మరైజ్ చేశాయి.. ఇందులో నాగార్జున సూపర్‌స్టైలిష్‌గా కన్పించటం సినిమాపై క్యూరియాసిటీని పెంచింది.. ఇపుడు ఆ అంచనాలను రెట్టింపుచేస్తూ ట్రైలర్‌ను విడుదలచేశారు. సూపర్‌స్టార్ మహేష్‌బాబు ఈచిత్రం ట్రైలర్‌ను విడుదల చేసి టీంకు బెస్ట్ విషెస్ తెలిపారు. ట్రైలర్ ప్రధానపాత్రను పరిచయం చేయటంతోపాటు కథాంశంపై క్యూరియాసిటీని పెంచింది.. ఇంటర్‌పోల్ ఆఫీసర్ విక్రమ్ (నాగార్జున) గ్యాండ్‌స్టర్ల నుంచి ముప్పు ఉన్న తన చెల్లెలు, మేనకోడలును సంరక్షిస్తానని తండ్రికి మాట ఇస్తాడు.. కథాంశం, కథనం రెండూ ఆసక్తికరంగా ఉన్నాయి. ఫ్యామిలీ డ్రామా , ఎమోషనల్ కనెక్ట్‌తో సినిమా అన్నివర్గాల ప్రేక్షకులను ఆకట్టుకునేలా ఉంది. ప్రవీణ్ సత్తారు అందరినీ ఆకర్షించే అన్ని అంశాలు ఈచిత్రంలో ఉండేలా చూసుకున్నారని ట్రైలర్ నుచూస్తే తెలుస్తోంది. కొన్ని థ్రిల్లింగ్ సన్నివేశాలతో అతని స్టైలిష్ టేకింగ్ రోలర్ కోస్టర్ రైడర్‌ను అందిస్తోది.. నాగార్జున తన ఫరెసియాస్ యాక్ట్‌తో ఏజెంట్ విక్రమ్‌గా పవర్‌ప్యాక్డ్ పెర్ఫామెన్స్‌తో అదర గొట్టారు.. ట్రెండీ ఎటైర్‌తోపాటు సూటల్‌లు, యూనిఫామ్‌లోకూడ తనదైన ఫ్యాషన్‌తో నాగార్జున అలరించారు.. నాగార్జున సబార్డినేట్‌గా సోనాల్ చౌహాన్ కన్పించింది. గ్లామర్ విందును కూడ ఆమె పంచారు. నాగార్జునసోదరిగా గుల్ పగాన్ నటిస్తు న్నారు.. మేనకోడలుగా అనిఖా సురేంద్రన్ కన్పించింది.. ట్రైలర్‌లో ది ఘోస్ట్ తన ప్రధాన ఆయుధం తమహగనే వాడినట్టు చూపించారు. ట్రైలర్‌లో ప్రతి బిల్ గ్రిప్పింగ్, యాక్షన్ ప్యాక్‌డగా మును పెన్నడూ లేని విధంగా కన్పిస్తోంది.. ఒక సీరియస్ మిషన్‌లో ఉన్న నాగార్జున పలికిన డైలాగులు పవర్‌ఫుల్‌గా ఉన్నాయి. ఇప్పటి వరకు ఉన్న అంచనాలను ఈ ట్రైలర్ రెట్టింపు చేసింది. నారాయణదాస్ నారంగ్ ఆశీస్సులతో శ్రీ వెంకటేశ్వర సినిమాస్ ఎల్‌ఎల్‌పి,నార్త్‌స్టార్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్లపై సునీల్ నారంగ్‌తో కలిసి పుస్కుర్ రామ్మోహన్ రావు , శరత్ మరార్ ఈచిత్రాన్నినిర్మించారు.. మార్క్ కె.రాబిన్ సంగీతం అందిస్తున్నారు. భారీ అంచాల మధ్య దసరా కానుకగా అక్టోబర్ 5న థియేటర్లలో ఈచిత్రం రాబోతోంది.

# రెండు సీక్వెల్స్‌పై అప్‌డేట్..

సూపర్‌స్టార్ మహేష్‌బాబు హీరోగా డాషింగ్ డైరెక్టర్ పూరిజగన్నాథ్ దర్శకత్వంలో తెరకెక్కిన బిగ్గెస్ట్ ఇండ్రస్టీ హిట్ మూవీ 'పోకిరి'.. పూరిజగన్నాద్ సొంత సంస్థ వైష్ణో అకాడమీ, ఇందిరా ప్రొడక్షన్స్ సంస్థలపై తెరకెక్కిన ఈ మూవీ విడుదల తర్వాత ప్రతి ఏరియాలో కూ డ భారీ సెన్సేషన్ సృష్టించింది. అంతేకాదు కలెక్షన్లలో సరికొత్త రికార్డు క్రియేట్ చేసింది. ఈచిత్రంలో మహేష్‌బాబు హీరోగా నటించారు.. అనంతరం 2012లో మహేష్‌తో పూరి చేసిన బిజినెస్ మ్యాన్ .. ఇందు లో సూపర్‌స్టార్ సూర్యభాయ్ అనే పవర్‌ఫుల్ రోల్ చేయటం , ఆ పాత్రతో యావత్ యువత మాస ఆడియెన్స్‌ను విపరీతంగా ఆకట్టుకోవటం జరిగింది. అప్పట్లో కేవలం 2గంటల 12 నిముషాల నిడివిలో భారీ మాస్ యాక్షన్ మూవీగా తెరకెక్కిన బిజినెస్ మ్యాన్ పెద్ద విజయం సాధించింది..



అప్పటి నుంచి పోకిరి, బిజినెస్ మ్యాన్ మూవీస్‌కు సీక్వెల్స్ వస్తే బాగుండు అని కేవలం సూపర్‌స్టార్ అభిమానులు మాత్రమే కాదు.. యావత్ తెలుగు సినిమా ప్రేమికులు అందరూ ఎంతో ఎదురుచూశారు. అయితే అవి కార్య రూపం దాల్చలేదు.. ఇదిలా ఉండగా లైగర్ మూవీ ప్రొమోషన్లలో భాగంగా పూరిజగన్నాథ్ ఓ ఆంగ్ల పత్రికకు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ఈ రెండు సినిమాల ప్రస్తావన వచ్చింది.. అంతేకాదు పూరి జగన్నాద్ సెన్సేషనల్ అప్‌డేట్ ఇచ్చారు. డాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాథ్ మాట్లాడుతూ, తనకు బిజినెస్ మ్యాన్ మూవీని త్వరలో హిందీలో రీమేక్ చేసే ఆలోచన ఉందని, అలాగే త్వరలో దాని గురించి ఆలోచిస్తానని అన్నారు. పోకిరి, బిజినెస్ మ్యాన్ మూవీస్‌కి సీక్వెల్స్ చేద్దాం అని తాను, మహేష గారు భావించామని, అయితే అప్పటి పరిస్థితులు అలాగే ఇద్దరి నెక్ట్స్ కమిట్‌మెంట్స్ కారణంగా కుదరలేదన్నారు. కాగా తనకు పండుగాడు, సూర్య భాయ్ రెండు క్యారెక్టర్లు అంటే ఎంతో ఇష్టమని,మరీ ముఖ్యంగా ఆడియెన్స్ నుంచి ఎంతో సూపర్‌క్రేజ్ అందుకున్నాయని అన్నారు. అందుకే అన్ని కలిసి వస్తే తప్పకుండా పోకిరి, బిజినెస్ మ్యాన్ మూవీస్ రెండింటికీ త్వరలో ఫ్రాంఛైజ్ సీక్వెల్స్ తెలుగులో మహేష్‌తోనే చేసే ఆలోచన కూడ ఉందని తెలిపారు. అయితే ఆయా ప్రాజెక్టులు స్టార్ట్ చేయటానికి మరికొంత సమయం పడుతుందని చెప్పుకొచ్చారు.

# 'ఇండియన్ 2'పై ఆసక్తికర కామెంట్

స్టార్ డైరెక్టర్ శంకర్‌తో కలిసి మెగాపవర్‌స్టార్ రామ్‌చరణ్ చేస్తున్న ఆర్‌సి 15 సినిమాపూ భారీ అంచనాలు ఏర్పడ్డాయి.. ఈచిత్రం షూటింగ్ ప్రస్తుతానికి వాయిదా పడింది..కాగా శంకర్ స్టార్ట్ చేసిన ఇండియన్2 షూటింగ్‌ను సిద్ధమయ్యారు.. ఇదే విషయాన్ని సోషల్‌మడియాలో ఆయన



వెల్లడించారుకూడ.. తాజాగా ఈ పోస్ట్‌పై రామ్‌చరణ్ స్పందించారు. ఆర్‌సి 15 షూటింగ్ సెట్స్‌లో మిమ్మల్ని కలిసేందుకు ఎదురుచూస్తున్నానని పేర్కొన్నారు. అంతేకాదు ఇండియన్2 పున: ప్రారంభం అయినందుకు ఎగ్జయిట్‌గా ఉన్నట్టు తెలిపారు. ఆల్ ది బెస్ట్ అంటూ పోస్ట్‌చేశారు.. రామ్‌చరణ్ పోస్ట్ ఇపుడు సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది.

# 'విక్రమ్ వేద' టీజర్‌కు అనూహ్య స్పందన

బాలీవుడ్ స్టార్ హీరోలు హృతిక్ రోషన్, సైఫ్ ఆలీఖాన్ నటించిన యాక్షన్ థ్రిల్లర్ విక్రమ్ వేద... పుష్కర్, గాయత్రి ఈచిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ప్రస్తుతం పోస్ట్‌ప్రొడక్షన్ పనులు వేగంగా జరుగుతున్నాయి.. సెప్టెంబర్ 30న ఈచిత్రాన్ని విడుదల చేయటానికి మేకర్స్ భారీ సన్నాహాలు చేస్తున్నారు.. ఈ మూవీ టీజర్‌ను యూనిట్ విడుదల చేసింది.. యాక్షన్ విజువల్స్‌తో విక్రమ్ వేద ఆడియెన్స్‌ను సర్‌ప్రైజ్ చేస్తోంది.. వేద పాత్రలో హృతిక్ రోషన్,విక్రమ్ పాత్రలో సైఫ్ ఆలీఖాన్ నటించారు.. అసలు వీరిద్దరి మధ్య ఎలాంటి ఎంగేజింగ్ స్టోరీ నడిచిందనేది అందరిలోనూ ఆసక్తిని రేకెత్తిస్తోంది.. టీజర్ వ్యవధి 1 నిముషం 46 సెకన్లుగా ఉంది.. ఈటీజర్‌లోనే విక్రమ్ వేద మధ్య జరిగే కథా ప్రపంచాన్ని చూపించే ప్రయత్నం చేశారు దర్శకులు. ప్రేక్షకులు ఆనందంతో విజిల్స్ వేసే డైలాగులు, భారీ స్థాయిలో యాక్షన్ సీక్వెన్స్‌తో ఎమోషనల్ డ్రామాగా సినిమా రూపొందిందని తెలుస్తోంది. ఈసన్నివేశాలను బ్యాగ్రౌండ్ స్కోర్ మరో లెవల్‌కు తీసుకెళ్లింది.. కంప్లీట్ ఎంటర్‌టైన్‌మెంట్ ప్యాకేజీగా విక్రమ్ వేద తెరకెక్కిందని టీజర్‌తో క్లియర్‌కట్‌గా అర్థమవుతుంది.. హీరోలు హృతిక్ రోషన్, సైఫ్ ఆలీఖాన్‌లతోపాటు సినిమాను డైరెక్టు చేసిన పుష్కర్–గాయత్రిలకు సోషల్‌మీడియాలో ప్రశంసలు వెల్లువెత్తాయి.. దీంతో సెప్టెంబర్ 30న సినిమాను థియేటర్లలో చూడటానికి ప్రేక్షకులు మరింత ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.. గుల్షన్ కుమార్ సమర్పణలో టిసిరీస్, రిలయెన్స్ ఎంటర్‌టైన్‌మెంట్ కలిసి ఫ్రైడే ఫిల్మ్ వర్క్స్, జియో స్టూడియోస్, వై నాట్ స్టూడియోస్ ప్రొడక్షన్ కాంబినేషన్‌తో విక్రమ్‌వేద చిత్రాన్ని రూపొందిస్తున్నారు.. ఈచిత్రానికి భూషణ్ కుమార్, ఎస్. శశికాంత్ నిర్మాతలు.. ప్రపంచ వ్యాప్తంగా ఈచిత్రం సెప్టెంబర్ 30న భారీఎత్తున రిలీజ్‌కు సిద్ధమవుతోంది.






# 'డై హార్డ్ ఫ్యాన్' ట్రైలర్

సినిమాలో నటించే హీరోయిన్స్ అంటే యువతలో ఎంత క్రేజ్ ఉంటుందో తెలిసిందే. అలాంటిది ఓ అభిమాని తను అభిమానించే హీరోయిన్‌ను కలవాలనుకుంటాడు.. అనుకోకుండా హీరోయిన్‌ను కలిస్తే ఆ రాత్రి ఏంజరిగిందనే ఈ చిత్రం కథాంశం.. శ్రీహాన్ సినీ క్రియేషన్స్ బ్యానర్‌పై శర్మ, శివ ఆలపాటి, షకలక శంకర్, రాజీవ్ కనకాల , నోయల్ తదితరులు నటిస్తున్న ఈచిత్రానికి అభిరామ్ ఎం దర్శకత్వం వహిస్తున్నారు. ఈచిత్రమే డై హార్డ్ ఫ్యాన్.. ఈచిత్రంలో హీరోయిన్‌కి డై హార్డ్ ఫ్యాన్‌గా శివ ఆలపాటి నటిస్తున్నారు. మధు పొన్నాన్ సంగీతం అందిస్తున్నారు. ఈసినిమాకు సయ్యద్ తేజుద్దీన్ మాటలు రాస్తున్నారు.. తాజాగా ఇందులో పరుగే పరుగు పాటను స్టార్ హీరోయిన్ రకుల్‌ప్రీత్‌సింగ్ విడుదలచేశారు.. ఈ పాట చాలా అద్భుతంగా ఉందని, ప్రేక్షకులనుంచి మంచి స్పందన వస్తోంది.. అన్నికార్యక్రమాలు పూర్తిచేసి సెప్టెంబర్ 2న గ్రాండ్‌గా ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారు. ఈసందర్భంగా ప్రముఖ దర్శకుడు సుకుమార్ ట్రైలర్‌ను విడుదల చేశారు.. అనంతరం యూనిట్ మీడియాతో మాట్లాడింది. ప్రముఖ దర్శకుడు సుకుమార్ మాట్లా



డుతూ, అభిరామ్ ఎం దర్శకత్వంలో చంద్రప్రియ సుబుధి నిర్మించిన సస్పెన్స్ కామెడీ డ్రామాగా తెరకెక్కిన ఈచిత్రం ట్రైలర్ బాగుందన్నారు. ఈసినిమాకు నా ఫ్రెండ్ మధు మంచి మ్యూజిక్ ఇచ్చాడని అన్నారు. మంచి కాన్సెప్ట్‌తో వస్తున్న ఈచిత్రం టీం అందరికీ మంచి పేరు తీసుకు రావాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. చిత్ర దర్శకుడు అభిరామ్ మాట్లాడుతూ, చాలా మంది టైటిల్ క్రేజీగా ఉందని పెట్టారా అని అడుగుతున్నారని, అయితే టైటిల్ తగ్గట్టే సినిమా ఉంటుం దన్నారు.. సెప్టెంబర్ 2న ప్రేక్షకుల ముందుకు వస్తున్న మా చిత్రం గొప్ప విజయం సాధిస్తుందనే నమ్మకం ఉందన్నారు. కార్యక్రమంలో నిర్మాత చంద్రపియ సుబుధి, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ సందీప్ కింతలి, నటుడు షకలక శంకర్, నటుడు నోయల్, చిత్ర హీరో శివ ఆలపాటి, చిత్ర హీరోయిన్ ప్రియాంకశర్మ, సినిమాటోగ్రాఫర్ జగదీష్ బొమ్మిశెట్టి, జర్నలిస్టు ఏలూరు శ్రీనివాస్, నటుడు కేశవ్ దీపక్ తదితరులు మాట్లాడారు.

# అమ్మతో కలిసి బ్యూటిఫుల్ ఫొటో పోస్ట్



మెగాపవర్‌స్టార్ రామ్‌చరణ్ తాజాగా ప్రముఖ దర్శకుడు శంకర్‌తో తన కెరీర్‌లో 15వ సినిమా చేస్తున్నారు.. ఈచిత్రం నుంచి ఆయన చిన్న బ్రేక్‌లో ఉన్న గ్యాప్‌లో తన కుటుంబంతో కలిసి సంతోషంగా గడుపుతున్నారు. తాజాగా ఆయన సోషల్‌మీయాలో పంచుకున్న పోస్ట్ అభిమానులకు ఆనందం కల్గిస్తోంది.. అమ్మ సురేఖతో తీసుకున్న ఒక బ్యూటిఫుల్ ఫొటోను గురువారం ఉదయం షేర్ చేశారు. 'ఇంతకన్నా మంచి పోస్ట్‌తో నేను నా ఈరోజుని స్టార్ట్ చెయ్యకుండా ఉండలేనని' పేర్కొన్నారు.. తన ఆనందాన్ని వ్యక్తంచేశారు.. దీంతో గురువారం ఉదయం తన అభిమాన హీరో ఇంత హ్యాపీగా ఫీల్ అవుతూ పోస్ట్ చేయటంతో అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. సెప్టెంబర్ మొదటివారంలో రామ్‌చరణ్ తన సినిమా షూటింగ్‌లో పాల్గొననున్నారు.

# మహేష్‌బాబు మూవీలో భారీ ఫైట్స్

సూపర్‌స్టార్ మహేష్‌బాబు, ప్రముఖ దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ ముచ్చటగా మూడవ కలయికలో త్వరలో ఎస్‌ఎస్‌ఎంబి 28 చిత్రం సెట్స్‌మీదకు వెళ్లనుంది.. హారికా అండ్ హాసిని క్రియేషన్స్ బ్యానర్‌పై సూర్యదేవర రాధాకృష్ణ నిర్మిస్తున్నారు. ఈచిత్రానికి థమన్ సంగీతం అందిస్తున్నారు. పూజాహెగ్డే హీరోయిన్‌గా నటిస్తోంది.. ఇక ఈ మూవీని దాదాపు రూ.200 కోట్లకు పైగా భారీ బడ్జెట్‌తోనిర్మిస్తున్నారు. దీన్ని గ్రాండియర్ యాక్షన్ కమర్షియల్ ఎంటర్‌టైనర్‌గా దర్శకుడు తెరకెక్కిం



చనున్నట్టు సమాచారం.. ఈ మూవీకి యంగ్ ఫైట్‌మాస్టర్స్ అన్బరివు ద్వయం పనిచేయబో తున్నారు. ఇప్పటికే కేజీఎఫ్2, విక్రమ్ వంటి బ్లాక్ బస్టర్ చిత్రాలకు వర్క్‌చేసిన వీరిద్దరూ ప్రస్తుతం రామ్‌చరణ్ , శంకర్ మూవీతోసహా ఎస్‌ఎస్‌ఎంబి 28కి పనిచేస్తున్నారు. ఇదిలా ఉండగా ప్రీప్రొడక్షన్ పనులు కూడ పూర్తిచేసుకున్న ఈ ప్రాజెక్టు కోసం వీరిద్దరూ యాక్షన్ సీన్స్‌తోపాటు ఫైట్స్‌ను కూడ ఎంతో భారీస్థాయిలో డిజైన్ చేస్తున్నారు.. స్టోరీ, స్క్రీన్‌ప్లే, సాంగ్, బిజీఎంతోపాటు ఈ మూవీలో యాక్షన్ ఎపిసోడ్స్ కూడ అదిరిపోయేలా ఉంటాయని అంటున్నారు. కాగా ఈచిత్రం వచ్చే ఏడాది ఏప్రిల్ 28న భారీగా విడుదల చేయనున్నారు.

# డిజిటల్ ప్రీమియర్‌కు రెడీ

స్టార్ హీరో కిచ్చా సుదీప్ నటించిన తాజా చిత్రం విక్రాంత్ రోణ గతనెలలోనే ప్రేక్షకుల ముందుకు వచ్చిన సంగతి తెలిసిందే. అనూప్ భండారి దర్శకత్వం వహించిన ఈచిత్రం ప్రేక్షకుల నుంచి విశేష స్పందన రాబట్టుకుంది.. ఇపుడు తాజాగా ఓ అప్‌డేట్ వచ్చింది.. మాగ్నమ్ ఓపస్ డిజిటల్ రంగ ప్రవేశం చేయటానికి సిద్ధంగా ఉంది.. భారీ ధరకు డిజిటల్‌హక్కులను దక్కించుకున్న జీ5, దాని



సోషల్ మీడియా ప్రొఫైల్స్‌ను తీసుకుని మెగా చిత్రాన్ని సెప్టెంబర్ 2న ఫ్లాట్‌ఫామ్‌లో ప్రదర్శించనున్నట్టు వెల్లడించింది.. నిరూప్‌భండారి , నీతా అశోక్ , జాక్వెలిన్ ఫెర్నాండెజ్ కీలకపాత్రల్లో నటించారు. ఈచిత్రాన్ని షాలిని ఆర్ట్స్, కిచ్చా క్రియేషన్స్ బ్యానర్లపై నిర్మించారు. అంజనీష్ లోక్‌నాథ్ సంగీతం అందించారు.

# దుల్కర్ సల్మాన్ తాజా మూవీ రెడీ



మలయాళ స్టార్ హీరో దుల్కర్ సల్మాన్ తాజాగా తన రెండవ తెలుగు సినిమా సీతారామమ్ సక్సెస్‌ను ఆస్వా దిస్తున్నారు. కాగా గురువారం ఆయన తదుపరి చిత్రం విశేషాలు తెలిశాయి.. దుల్కర్ సల్మాన్ బాలీవుడ్‌లో చుప్ రివెంజ్ ఆఫ్‌ది ఆర్టిస్టు అనే సినిమా చేస్తున్నారు. కాగా సైకలాజికల్ థ్రిల్లర్ ఈ ఏడాదిసెప్టెంబర్23న థియేటర్లలో విడుదలకానున్నట్టు మేకర్స్ తెలిపారు. ఆర్ బాల్కీ ఈచిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. ఈచిత్రంలో సన్నీ లియోన్,శ్రేయ ధన్వంతరి, పూజాభట్ తదితరులు నటిస్తున్నారు. పెన్ స్టూడియోస్ నిర్మిస్తోంది. అమిత్ త్రివేది సంగీతం అందిస్తున్న ఈ చిత్రంపై భారీ అంచనాలు నెలకొ న్నాయి.

# పాజిటివ్ వైబ్స్...



యంగ్ టాలెంటెడ్ హీరో పంజా వైష్ణవ్ తేజ్ తన కెరీర్‌లో డెబ్యూట్ మూవీతోనే 100 కోట్ల క్లబ్‌లో జాయిన్ అయి సంచలనం సృష్టించారు.. దీని తర్వాత మంచి సబ్జెక్టు లను ఎంచుకుంటూ వస్తున్న ఈ హీరో తాజాగా రంగరంగ వైభవంగా చిత్రంలో నటిస్తున్నారు. నూతన దర్శకుడు గిరీశయ్య తెరకెక్కిస్తున్న ఈచిత్రంపై భారీ అంచనాలు ఏర్పడ్డాయి.. తాజాగా విడుదలైన థియేట్రికల్ ట్రైలర్ ఈసినిమాపై ఆడియెన్స్‌లో మంచి పాజిటివ్ వైబ్స్ క్రియేట్ చేసింది.. సోషల్ మీడియాలో కూడ ఈసినిమాపై పాజిటివ్ ఫీడ్‌బ్యాక్ ఇస్తున్నారు.. కేతికశర్మ హీరోయి న్‌గా నటించిన ఈచిత్రం సెప్టెంబర్ 2న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్న ఈచిత్రాన్ని శ్రీ వెంకటేశ్వర సినిమాస్ నిర్మిస్తోంది..

